RNI: TELTEL 02103

గ్రామ దండోరా

అక్షరం నా ఆయుధం

తెలుగు దినపత్రిక

10-4-2023 మంగళవారం

KN CREATIONS & PUBLICATIONS

సంపుటి : 1 సంచిక : 71 వేల : 3




అందమైన తెలుగమ్మాయిలు మెరుపు తీగల్లా హంస నడకతో ఆకట్టుకున్నారు. నగరంలోని ఓ హోటల్‌లో తెలుగు అమ్మాయి ఆడిషన్లు జరిగాయి.







# ఏపీ రాజకీయాలపై.. కేసీఆర్ 'ఉక్కు' పాదం



## కేసీఆర్ సరికొత్త స్కెచ్..ఒక్క దెబ్బకి మూడు పిట్టలు

- ఏపీలో ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకోబోతున్న కేసీఆర్
- ఉక్కు సమస్యను నెత్తికెక్కించుకుంటున్న తెలంగాణ సీఎం
- ఒకే ఒక్క స్కెచ్‌తో అటు బీజేపీ, వైసీపీ, ఏపీ ప్రతిపక్షాలకు ఝలక్
- త్వరలోనే ఏపీలో కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాటుకు రంగం సిద్ధం
- విశాఖ ఉక్కు బిడ్ దక్కించుకోనున్న బీఆర్ఎస్ నేత

2 లో

# దేవేందర్‌నగర్‌లో క 'సాయి' కబ్జాలు



## ప్రభుత్వ భూములు అమ్మి సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారుడు సాయి

- గంజాయి బ్యాచ్‌ను కాపలాగా పెట్టుకున్న క 'సాయి'
- రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే అక్రమ నిర్మాణాలు
- నీకింత, నాకింత అంటూ పంచుకుతింటున్న అవినీతి అధికారులు, కబ్జాదారులు
- కవరేజీకి వెళ్లిన విలేకరులపై భౌతిక దాడులకు పాల్పడ్డ క 'సాయి' అనుచరులు
- కేసులు నమోదైనా తీరు మార్చుకోని భూకబ్జాదారుడు
- ఇరవైకి పైగా అక్రమ నిర్మాణాలు చేసినా కనిపించడం లేదా...?
- ఇకనైనా చర్యలు తీసుకుంటారా లేక అవినీతిని ఒప్పుకుంటారా...?

3 లో





### బిఆర్ఎస్ నుంచి

# పొంగులేటి, జూపల్లిల సస్పెన్షన్

## పార్టీ వ్యతిరేక కార్యకలాపారలకు పాల్పడుతున్నారని చర్చ

**హైదరాబాద్:** ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ అధిష్టానం వేటు వేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇద్దరు నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పార్టీ నిబంధనలు ఉల్లంఘించారని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. కొత్తగూడెంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో సీఎం కేసీఆర్ టార్గెట్ గా ఇద్దరు నాయకులు విమర్శలు చేశారు. కొంతకాలంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్‌కు దూరంగా ఉంటున్నారు. సమయం, సందర్భం దొరికినప్పుడల్లా కేసీఆర్ ప్రభుత్వ పరిపాలనపై పొంగులేటి విమర్శలు చేస్తున్నారు. 9వ తేదీన కొత్తగూడెంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి జూపల్లి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. అక్కడ రాష్ట్ర ప్రభుత్వ తీరును తూర్పారపట్టారు. ఉద్యమం కోసం పోరాడిన నాయకులు, కార్యకర్తలపై కేసులు పెడుతారా..? ప్రజాప్రతినిధులకు కనీసం అపాయింట్ మెంట్ కూడా కేసీఆర్ ఇవ్వరా.. ? తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశారని, ఇందుకోసమే తెలంగాణ తెచ్చుకున్నామా..? అని పొంగులేటి, జూపల్లిలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఇద్దరు నాయకులు ఇప్పటి వరకూ బీఆర్ఎస్ కు రాజీనామా చేయలేదు. కానీ, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. తరచూ ప్రభుత్వ తీరును ఎండగడు తున్నారు. ఏప్రిల్ 9న ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పొంగులేటి, జూపల్లిపై బీఆర్ఎస్ అధిష్టానం వేటు వేసింది. గత మూడేళ్లుగా తనకు సభ్యత్వం కూడా ఇవ్వలేదని, అధిష్టానాన్ని కలిసే ప్రయత్నం చేసినా అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదని మిగతా 2లో

### సుప్రీంలో కేసు విచారణ సమయం

# గవర్నర్ తమిళసై అనూహ్య నిర్ణయం

## మూడు బిల్లులను ఆమోదించిన గవర్నర్



**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో తెలంగాణ పెండింగ్ బిల్లుల ఆమోదం పిటిషన్ పై సోమవారం విచారణ జరగనున్న నేపథ్యంలో గవర్నర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై మూడు బిల్లులను వెంటనే ఆమోదించారు. మరో రెండు బిల్లులను వెనక్కి పంపారు. రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. మరో మూడు బిల్లులను గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారు. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లుల ఆమోదం కోసం తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. చట్ట సభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్ ఆమోదముద్ర వేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రతివాదులుగా గవర్నర్ కార్యదర్శి, కేంద్ర న్యాయశాఖ కార్యదర్శిని చేర్చింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందు విచారణ జరగనుంది. ఇప్పటి వరకు గవర్నర్ వద్ద పెండింగ్‌లో మిగతా 2లో

### ఇవిఎంలు భద్రపరిచిన

# స్ట్రాంగ్ రూం



- తాళాలు మిస్ అయినట్లు అధికారుల వెల్లడి
- అధికారుల తీరుపై అడ్లూరి ఆగ్రహం
- హైకోర్టుకు తెలపాలని డిమాండ్

2 లో

# భారత్‌లోనే... భారీ విగ్రహం

## హైదరాబాద్ ట్యాంక్‌బండ్ ప్రాంతంలో 125 అడుగుల భారీ అందేద్కర్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు షురూ

- ఏప్రిల్ 14న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా జరగనున్న ఆవిష్కరణ
- 155 టన్నుల స్టీల్.. 111 టన్నుల కంచుతో రూపకల్పన
- సుమారు రూ.146 కోట్ల వ్యయంతో రూపొందించిన విగ్రహం
- అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా 125 అడుగుల విగ్రహం ఏర్పాటు
- 50 అడుగులతో పార్లమెంట్ ప్రతిమ ఏర్పాటు... మొత్తం కలిపి 150 అడుగులు
- దేశంలోనే అతి పెద్ద విగ్రహంగా తయారు

**హైదరాబాద్:** భారత రాజ్యాంగ నిర్మాణానికి స్ఫూర్తిదాతగా నిలచిన ఆ మహనీయుడు అరుదైన గౌరవాన్ని అందుకోబోతున్నారా ఆయన స్మృతికి నివాళిగా...నగరం నడిబొడ్డున దేశంలోనే అత్యంత ఎత్తయిన 125 అడుగుల విగ్రహం ఏర్పాటు కాబోతోందా బుడుగు బలహీన వర్గాలకు అండగా నిలచిన ఆ ఆశాజ్యోతి ఎవరు ఆ విగ్రహం ఏర్పాట్లు ఎక్కడ జరుగుతున్నాయి...దేశంలోనే అత్యంత పెద్ద విగ్రహం విశేషాలు తెలుసుకోవాలని అనుకుంటున్నారా...ఎక్కడో కాదు మన హైదరాబాద్ నడిబొడ్డునే...ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతంలో... చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డ స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ఆయన ఆర్థిక నిపుణుడు...దళితోద్ధారకుడు...మహా మేధావి...బహుముఖ ప్రజ్ఞాశాలి...అటువంటి మహానేతకు నివాళిగా హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల విగ్రహం రూపుదిద్దుకుంది. దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఏప్రిల్ 14న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరగబోతోంది. ఈ విగ్రహం మిగతా 2లో



## కొత్తగా 5,880 కేసులు నమోదు

**న్యూఢిల్లీ:** దేశంలో కరోనా వైరస్ కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా కొత్తగా 5,880 కేసులు నమోదు అయినట్లుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆదివారంతో పోలిస్తే 523 కరోనా కేసులు పెరిగాయి. తాజా కేసులతో కలిపితే దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 35,199కి పెరిగాయి. వైరస్ కు మరో 14 మంది బలయ్యారు. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లలో నలుగురు చొప్పున మరణించగా, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్ర రాజస్థాన్ నుండి ఒక్కొక్కరు, కేరళలో రెండు మరణాలు నమోదయ్యాయి. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేందప్రభుత్వం అలర్ట్ అయింది. కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షల సంఖ్యను పెంచాలని అన్నీ రాష్ట్రాలకు సూచించింది.

## నల్లగొండ జిల్లాలో పరువు హత్య

**నల్గొండ:** జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. నిడమానూరు మండలం గుంటుపల్లిలో ఓ యువకుడి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని తెలుస్తోంది. నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం జి.అన్నారం దళిత సామాజికవర్గానికి చెందిన ఇరుగు నవీన్.. బీసీ సామాజికవర్గానికి చెందిన ఓ యువతి ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇద్దరి ప్రేమ వ్యవహారం వివాదంగా మారింది. రెండు వర్గాల మధ్య తరచూ ఘర్షణలు నడుస్తున్నాయి. ఆ క్రమంలో.. యువతిని మరిచిపోకపోతే చంపేస్తామంటూ.. గతంలో నవీన్‌ను యువతి బంధువులు బెదిరించినట్లు యువకుడి బంధువులు ఆరోపిస్తున్నారు. వివాదాలతో విసిగిపోయిన యువకుడు.. యువతి బంధువులతో మాట్లాడమని.. తిరుమల్ అనే వ్యక్తిని కలిశాడు. చొరవ తీసుకున్న తిరుమల్.. యువతి బంధువులను చర్చకు పిలిచాడు. నిడమానూరు మండలం గుంటిపల్లి శివారులో మాట్లాడుకుందామని చెప్పాడు. దాంతో అక్కడకు చేరుకున్న యువతి బంధువులు.. అదును చూసి నవీన్‌ను వేట కొడవళ్లతో నరికి చంపారు. ప్రేమ వ్యవహారంపై మాట్లాడేందుకు గుంటుపల్లి నుంచి మూడు బైకులపై వచ్చిన 9 మంది యువతి బంధువులు.. వచ్చిరాగానే కత్తులతో నరికి చంపినట్లు పేర్కొంటున్నారు. నవీన్‌ను హత్య చేసి వారంత పరారయ్యారు. ప్రేమ వ్యవహారంలోనే యువతి బంధువులు హత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ఏపీ రాజకీయాలపై... కేసీఆర్ 'ఉక్కు' పాదం

**హైదరాబాద్:** విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనేది పాతది. ఇప్పుడు కొత్త నినాదం రాబోతోంది. విశాఖ ఉక్కు – తెలుగోడి హక్కు అని నినదించబోతున్నారు కేసీఆర్. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. కార్మికులు ప్రైవేటీకరించొద్దని మొత్తుకుంటున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. ప్రైవేటీకరణ ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్తోంది. దీంతో కార్మికులు ఉద్యమ బాట పట్టారు. అయినా కేంద్ర ప్రభుత్వంలో కదలిక రావట్లేదు. ఏపీలోని పార్టీలు కేంద్రంపై పోరాటానికి సాహసం చేయట్లేదు. సరిగ్గా ఇదే అంశాన్ని ఎత్తుకోవడం ద్వారా ఏపీలో పాగా వేయాలనుకుంటున్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని పట్టుదలగా ఉన్న కేసీఆర్ కు ఆ ప్రయత్నాలు అంతగా సఫలీకృతం అవ్వడం లేదు. ఇరుగు పొరుగు రాష్ట్రాలలో పాగా వేయాలని భావించినా తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ వ్యవహార శైలితో పొరుగు రాష్ట్రాల ప్రజలు మనసుల్లో విలన్ గా కేసీఆర్ స్థానం సంపాదించుకున్నారు.. ముఖ్యంగా ఆంధ్రులను కేసీఆర్ స్థాయిలో ఎవరు అవమానించలేదని చెప్పాలి.

తెలంగాణలో ఆంధ్ర ప్రాంతం వారు తమ ప్రాంతం చెప్పడానికి ఇబ్బంది పడే వాతావరణాన్ని ఆయన ఉద్యమ సమయం లో తీసుకోవచ్చారు. అందుకే రాష్ట్రాలు విడిపోయి ఇంత కాలమైనా కూడా కేసీఆర్ పట్ల ఆ వ్యతిరేకత అదే స్థాయిలో ఆ రాష్ట్ర ప్రజలలో ఉంది. అందుకే ఆంధ్రప్రదేశ్లో విస్తరించడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి అంతగా సక్సెస్ అవ్వలేదు. కాపు సామాజిక వర్గానికి చెందిన తోట చంద్రశేఖర్ ని పార్టీలోకి చేర్చుకొని అధ్యక్షుడ్ని చేసినా ఆ పార్టీ ఆశించిన మైలేజ్ అయితే రాలేదు%ా% అయితే ఈసారి బలమైన అస్త్రాన్ని వాడుకొని ఆంధ్రప్రదేశ్ లో పాగా వేయాలన్నట్టుగా కేసీఆర్ ప్లాన్ చ ే స ్ ు ్ న ా ్ ర ం ే ట . విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నది దశాబ్దల నాటి నినాదం... ఎన్నో ఉద్యమాలు, త్యాగాల ఫలితంగా ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలన్న కేంద్రం నిర్ణయించుకోవడంతో ప్రజలలో వ్యతిరేకత మొదలై అది ఉద్యమంగా దారి తీసింది ఆ ఫ్యాక్టరీ ఉద్యోగులతో పాటు స్థానిక ప్రజలు కూడా గత కొన్ని నెలలుగా అక్కడ ఉద్యమాలు చేస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మద్దతు లేకపోవడంతో ఆ ఉద్యమాలు సరైన ప్రభావం చూపలేకపోతున్నాయి.

జగన్ ప్రభుత్వం ఈ ఉక్కు కర్మాగారం విషయంలో కేంద్రాన్ని నిలదీయలేకపోతుందని అంతేకాకుండా ప్రత్యేక హోదా వంటి విషయాల్లో కూడా కేంద్రం మెడలు వంచుతామంటూ ఎన్నికల ముందు చెప్పిన జగన్ భారీ స్థాయిలో విజయం సాధించినా కూడా అసలు ఆ ఊసు ఎత్తకుండా ప్రజలను మోసం చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు విమర్శిస్తుంటాయి తమ తరఫున పోరాడే సరైన నాయకుడు లేని లోటు ఆంధ్ర ప్రజలు ఫీలవుతున్నారని ఇప్పుడు ఇలాంటి కీలక విషయంపై తాము పోరాటం చేస్తే తమపై వ్యతిరేకత తగ్గి మద్దతు దొరుకుతుందంటూ బారాసా నాయకత్వం లెక్కలు వేసుకుంటుందట.. ఇప్పటికే విశాఖ ఉక్కు విషయమై కేటీఆర్ కేంద్రానికి లేఖ రాయగా మిగతా నాయకులు కూడా మద్దతుగా ప్రకటనలు ఇచ్చారు అయితే ఇప్పుడు ఈ విషయంపై ఏకంగా దీక్ష చేయాలని కెసిఆర్ నిర్ణయించుకుంటున్నారు అంటూ వార్తలు వస్తున్నాయి ఏప్రిల్ మూడో వారంలో భారీ స్థాయిలో విశాఖలో మీటింగ్ పెట్టి విశాఖ తమ భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని బారాసా శ్రేణులు అంటున్నాయి. ఏపీలో బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడేందుకు అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ సాహసించట్లేదు. జనసేనాని పవన్ కల్యాణ్ ను బీజేపీ పద్దగా దేకట్లేదు. దీంతో అక్కడ విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల రోదన కేంద్రానికి వినిపించట్లేదు. అయితే బీజేపీని ఎలాగైనా గద్దె దించాలనుకుంటున్న కేసీఆర్.. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఉద్యమించాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే వైజాగ్ స్టీల్ కోసం కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేశారు. ఏపీలోని పార్టీలు పట్టించుకోకపోయినా కేటీఆర్ ఈ అంశంపై స్పందించడంతో స్టీల్ ప్లాంట్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించొద్దని నినాదంలో ఈ నెలలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కేసీఆర్ భావిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు అండగా నిలవాలనుకుంటున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరించుకుంటూ పోతోందని, ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవడం ద్వారా తమ ఉద్దేశాన్ని అటు ఏపీ ప్రజలకు, ఇటు కేంద్రానికి తెలియజేయాలనుకుంటున్నారు. అవసరమైతే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ బిడ్ లో తెలంగాణ ప్రభుత్వం తరపున పాల్గొనాలనుకుంటున్నారు. ఇదే జరిగేతే ఏపీలో ఒక్క దెబ్బకు రెండు పిట్టలు రాలినట్లు అవుతాయి. ఏపీలో బీఆర్ఎస్ పాగా వేసేందుకు మంచి వేదిక దొరుకుతుంది. అలాగే కేంద్రంలోని బీజేపీని ఎండగట్టినట్లవుతుంది. రెండు ప్రయోజనాలు నెరవేరినట్లు అవుతాయి. రాష్ట్ర విభజనకు కారకుడిగా కేసీఆర్ పై ఏపీలో తీవ్ర వ్యతిరేకత ఉంది. అయితే ఏపీలోని పార్టీలేవీ పట్టించుకోని ఒక మేజర్ అంశాన్ని ఎత్తుకుని ఉద్యమించడం ద్వారా తనపై ఉన్న అపప్రదను పోగొట్టుకోవాలనుకుంటున్నారు కేసీఆర్. అందుకే విశాఖ ఉక్కు – తెలుగోడి హక్కు నినాదంతో ఈ నెలలో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నారు.

# ఇవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూం

**జగిత్యాల:** జగిత్యాల జిల్లా ఈవీఎంల స్ట్రాంగ్ రూంనకు సంబంధించిన తాళం చేతులు మిస్సయినట్టుగా తెలుస్తోంది. అత్యంత భద్రంగా కాపాడాల్సిన కీస్ అదృశ్యం కావడం సంచలనంగా మారింది. ధర్మపురి ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించిన విషయంలో కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హై కోర్టను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 17ఏ, 17సి డాక్యూమెంట్లను స్కాన్ చేసి హై కోర్టుకు సమర్పించాల్సి ఉంది. సోమవారం స్ట్రాంగ్ రూంలో వీటిని బయటకు తీసేందుకు జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి సమాయత్తం కాగా ఎలక్షన్ పిటిషన్ ఉన్న రూంకు సంబంధించిన తాళం చేతులే లేకపోవడంపై అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేసారు. దీని పై ప్రభుత్వం, మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు తాళం చేతుల జతలు ఉండాలని, జిల్లా అడిషనల్ కలెక్టర్ కంట్రోల్ లో ఉండాల్సిన తాళం చేతులు మాయం కావడం సంచలనం గా మారింది. అసలు ఈ తాళం చేతులు ఎలా పోయాయన్నదే అంతుచిక్కకుండా పోయింది. కలెక్టరేట్ యంత్రాంగం ఆదివారం నుండే అన్వేషించినా ఫలితం లేకుండా పోవడంతో సోమవారం స్ట్రాంగ్ రూం తాళాలను పగలగొట్టాలని అధికారులు భావించారు. అయితే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాత్రం అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ తాళం చేతులు మిస్సయిన విషయాన్ని హై కోర్టు దృష్టికి తీసుకెళ్లి అనుమతి తీసుకున్న తరువాత తాళాలు పగలగొట్టాలని అన్నారు. దీంతో జగిత్యాల జిల్లా అధికార యంత్రాంగం మల్లగుల్లాలు పడుతోంది. జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ నియోజకవర్గం ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూం ను హైకోర్టు అదేశాలతో అధికారులు తెరిచారు. 2018 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రకటనలో అవకతవకలు జరిగాయని, ఎమ్మెల్యేగా గెలిచిన కొప్పుల ఈశ్వర్ ఎన్నిక అక్రమమని ఆరోపిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఎన్నికల ఫలితాలు తారుమరయ్యాయని.. రీ కౌంటింగ్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. 441 ఓట్ల తేడాతో తాను ఓటమిపాలు కావడంతో అవకతవకలు జరిగినట్టు ఆరోపించిన అడ్లూరి.. మళ్లీ రీకౌంటింగ్ నిర్వహించాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అడ్లూరి పిటిషన్ పై విచారణ చేపట్టిన హైకోర్టు.. కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ఫలితాలను భద్రపరిచిన స్టాం÷–రగ్ రూమ్ ను తెరిచి.. అప్పటి ఎన్నికకు సంబంధించిన 17ం,17 అ డాక్యుమెంట్ కాపీలను, సీసీ పుటేజీ, ఎన్నికల ప్రొసీడింగ్స్ ను ఏప్రిల్ 11వ తేదీన సమర్పించాలని రిటర్నింగ్ అధికారి భిక్షపతికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాషతో పాటు స్థానిక ఆర్డీవో, ఎమ్మార్వోలతో సుమారు 120 మంది ఆఫీసర్లు సమక్షంలో స్టాం÷–రగ్ రూమ్ తెరిచారు. ఆ తర్వాత ప్రొసీడింగ్స్ ను హైకోర్టుకు పంపనున్నారు. స్ట్రాంగ్ రూంఓపెన్ చేసే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యాడు. కానీ, మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరుకాలేదు. కొప్పుల తరపున డీసీఎంఎస్ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ప్రస్తుతం రీ కౌంటింగ్ ఆసక్తి రేపుతోంది. రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

# ఎపిలో ఇబిసి మహిళలకు శుభవార్త

**అమరావతి:** ఎపిలోని మహిళలకు జగన్ సర్కార్ శుభవార్త ప్రకటించింది. వైఎస్సార్ ఈబీసీ నేస్తం నగదును ఈ నెల 12న లబ్దిదారులు ఖాతాల్లో జమ చేయబోతున్నట్లు తెలిపింది. ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఈ కార్యక్రమం జరగనుంది. బటన్ నొక్కి నేరుగా అర్హుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. కమ్మ, రెడ్డి, క్షత్రియ, బ్రహ్మణ, వెలమ వంటి అగ్రవర్ణాలకు చెందిన పేదల కోసం జగన్ సర్కార్ ఈ స్కీమ్ తీసుకువచ్చింది. ఈ వర్గాలకు చెంది ఉండి.. 45 ఏళ్ల నుంచి 60ఏళ్లు మధ్య వయస్సు పేద మహిళల ఖాతాల్లో రూ.15వేలు జమ చేయనున్నారు. ఇలా ఏటా రూ. 15వేల చొప్పున మూడేళ్లలో మొత్తం రూ. 45,000 ఆర్థిక సాయం అందించనుంది ప్రభుత్వం. ఈ పథకం ద్వారా లబ్ది చేకూరాలంటే కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయి. గ్రామాల్లో అయితే ఆదాయం నెలకు 10 వేలకు మించికూడదు. అదే పట్టణాలు అయితే ఈ పరిమితి 12 వేలుగా ఉంది. మాగాణి 3 ఎకరాల కన్నా తక్కువ.. మెట్ట భూమి 10 ఎకరాల కన్నా తక్కువ ఉండాలి. మాగాణి, మెట్ట కలిపి ఉంటే.. 10ఎకరాల కంటే తక్కువ ఉండాలి. ఒకవేళ మన్సిపాలిటీలో స్థలం ఉంటే? అది 750 చదరపు అడుగుల కన్నా ఎక్కువ ఉండకూడదు. అలాగే ఫ్యామిలీలో ఎవరూ గవర్నమెంట్ జాబ్ చేస్తున్నవాళ్లు, పింఛన్ తీసుకుంటున్నవాళ్లు ఉండకూడదు. ఈ రూల్ విషయంలో పారిశుద్ధ్య కార్మికులకు మినహాయింపు ఉంది. అలానే ఫ్యామిలీలో ఎవరికీ ఫోర్ వీలర్ ఉండొద్దు. అలానే ట్యాక్స్ కట్టేవారు కూడా ఉండకూడదు. అర్హులైన మహిళ పేరు మీద ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా ఉండాలి. వయసు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా 45 నుండి 60 ఏళ్ళ మధ్య వయసు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద మహిళలకు ఆర్థిక సాయం చేస్తుంది జగన్ ప్రభుత్వం. అలాగే వైఎస్ఆర్ కాపునేస్తం ద్వారా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల్లోని పేద అక్కచెలలెమ్మలకు కూడా సాయం అందిస్తుంది. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన 45 నుండి 60 ఏళ్ళ వయస్సు గల పేద మహిళలందరికీ లబ్ది చేకూర్చే క్రమంలో.. మేనిఫెస్టోలో పెట్టకపోయినా అగ్రవర్ణాలకు చెందిన పేద మహిళల కోసం వైఎస్సార్ ఈజీసీ నేస్తం స్కీమ్ ప్రవేశపెట్టింది.

## తెలుగు మహిళా నేత కల్యాణి అరెస్ట్

**విజయవాడ:** తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి కల్యాణిని హనుమాన్ జంక్షన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గన్నవరంలో ఫిబ్రవరి 20న టీడీపీ, వైకాపా మధ్య జరిగిన గొడవలకు సంబంధించి నమోదైన రెండు కేసుల్లో కల్యాణి నిందితురాలిగా ఉన్నారు. దీంతో ఆమెకు ముందస్తు బెయిల్ రాకపోవడంతో అప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కాగా హనుమాన్ జంక్షన్‌లోని తన నివాసంలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో సోమవారం తెల్లవారుజామున కల్యాణి ఇంటిని ముట్టడించి, అదుపులోకి తీసుకున్నారు. మూల్పూరి సాయి కళ్యాణి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ అన్నారు. ఒక మహిళ పట్ల ఇంత దారుణంగా వ్యవహరించి పోలీసు వ్యవస్థకే కళంకం తెచ్చారన్నారు. వైసీపీ నేతల మెప్పు కోసం తప్పుడు కేసులు బనాయిస్తూ, మహిళలని చూడకుండా వేధిస్తున్న ప్రతీ ఒక్కరూ చట్టం ముందు నిలబడే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. కళ్యాణికి టీడీపీ అండగా ఉందని, మీకెవరు మద్దతు వస్తారో చూస్తామని లోకేష్ పేర్కొన్నారు.

## సచివాలయ అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కు చుక్కెదురైంది. తెలంగాణ నూతన సచివాలయంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంపై సీబీఐతో విచారణ జరపాలని వేసిన పిటిషన్ ను న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఈ కేసును కేఏ పాలే స్వయంగా వాదించారు. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై సీబీఐ ఎంక్వైరీ వేయాలా..? ఈ ప్రమాదంపై ఎఫ్ఐఆర్ దాఖలైందా..? అని ప్రశ్నించింది. అయితే.. తన జీవితానికి ముప్పు ఉందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు కేఏ పాల్. ఒకదానికి మరొక అంశం ముడిపెట్టొద్దని సుప్రీంకోర్టు పేర్కొంది. కేఏ పాల్ వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.

## పెళ్లి వేడుకల్లో కాల్పుల కలకలం

**లక్నో:** ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ లో జరిగిన ఓ పెళ్లి వేడుకలో కలకలం రేపింది. పెళ్లి కూతురే రివాల్వర్‌తో ఐదు సెకండ్లలో గాల్లో నాలుగు రౌండ్ల కాల్పులు జరిపింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హత్రాస్ లోని సేలంపూర్ గ్రామంలో పెళ్లికి వచ్చిన ఓ వ్యక్తి.. తన వద్ద ఉన్న రివాల్వర్ ను తీసి.. పెళ్లి కూతురికి ఇచ్చాడు. రివాల్వర్ ను తీసుకున్న వధువు.. ఐదు సెకండ్లలో నాలుగు రౌండ్లను గాల్లోకి కాల్పులు జరిపింది. అక్కడే ఉన్న వారంతా శబ్దానికి భయపడ్డారు. పక్కన ఉన్న పెళ్లికొడుకు సైతం ముందుగా కాస్త భయపడ్డాడు.

## మొదటి పేజి తరువాయి

### బిఆర్ఎస్ నుంచి పొంగులేటి, జూపల్లిల సస్పెన్షన్

జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. ఆదివారం జరిగిన సమావేశంలో సీఎం కేసీఆర్ తో పాటు పరిపాలన తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. గత ఏడాదిన్నర నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీపై ఆగ్రహంతో ఉంటూ వస్తున్నారు. సీఎం కేసీఆర్‌పై బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అయినప్పటికీ అధిష్టానం ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా ఆయన మద్దతుదారులపై బీఆర్ఎస్ అధిష్టానం వేటు వేసింది. దమ్ముంటే తనపై వేటు వేయాలని ఇప్పటికే పొంగులేటి సవాల్ విసిరారు. ఈ క్రమంలో నిన్నటి ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కాసేపటి క్రితమే అధినేత కేసీఆర్ ప్రెస్‌నోట్‌ను విడుదల చేశారు. పార్టీ నుంచి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందన ఇరువురిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు లేఖలో తెలిపారు. ఇప్పటికే పొంగులేటి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి తన మద్దతుదార్ల పేర్లను ప్రకటించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్, పొంగులేటి వర్గానికి మాత్రమే పోటీ ఉంటుందని ఆయన ఇప్పటికే స్పష్టం చేశారు. మరోవైపు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి హర్షవర్ధన్ చేతిలో ఓడిపోయారు. ఆ తరువాత హర్షవర్ధన్ బీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి జూపల్లి, హర్షవర్ధన్ మధ్య గొడవ రోజు రోజుకు ముదురుతున్న నేపథ్యంలో స్వయంగా మంత్రి కేటీఆరే రంగంలోకి దిగి జూపల్లిని బుజ్జగించారు. అయినప్పటికీ పార్టీకి వ్యతిరేకంగా జూపల్లి వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి వర్గంతో చేతులు కలపడంతో జూపల్లి కృష్ణారావుపైన కూడా పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంది. వీరిద్దరితో పాటు మరికొంతమంది నేతలను పొంగులేటి శిబిరంలో చేరే అవకాశాలు ఉన్న నేపథ్యంలో వారిపైనా కూడా బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సాధారణంగా బీఆర్ఎస్ పార్టీ.. తమ నాయకులను పార్టీ నుంచి పెద్దగా సస్పెండ్ చేయదనే ప్రచారం ఉంది. అసంతృప్తిగా ఉన్న నాయకులు వాళ్లంతట వాళ్లే వెళ్లిపోయేలా చేస్తుందనే ఆరోపణ ఉంది. 2018లో ముగ్గురు రెబల్స్ ను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఇప్పటి వరకూ ఎవర్నీ సస్పెండ్ చేయలేదని తెలుస్తోంది. డీ. శ్రీనివాస్ విషయంలోనూ ఆయనపై బీఆర్ఎస్ అధిష్టానం వేటు వేయలేదు. ఆయనే స్వయంగా రాజీనామా చేసి, పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. మరోవైపు.. ఈ ఇద్దరు నాయకులు ఏ పార్టీలో చేరుతారానేది కూడా ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏదైనా జాతీయ పార్టీలో చేరుతానని రెండు రోజుల క్రితమే పొంగులేటి ప్రకటించారు. అయితే.. ఆ జాతీయ పార్టీ కాంగ్రెస్సా, లేదా బీజేపీనా అనేది ఆసక్తిగా మారింది. మరి జూపల్లి పయనం ఏటు అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. గతంలో కాంగ్రెస్ లో పని చేశారు. మంత్రిగానూ సేవలందించారు.

### సుప్రీంలో కేసు విచారణ సమయం గవర్నర్ తమిళసై అనూహ్య నిర్ణయం

ఉన్న బిల్లులు.. 1. అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా (టర్మినేషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ లీజు) (సవరణ) బిల్లు 2. తెలంగాణ మున్సిపల్ చట్టాల (సవరణ) బిల్లు 3. తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (సవరణ) బిల్లు 4. యూనివర్శిటీ ఆఫ్ ఫారెస్ట్రీ తెలంగాణ బిల్లు 5. తెలంగాణ యూనివర్సిటీస్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ బిల్లు 6. తెలంగాణ మోటార్ వెహికల్స్ టాక్సేషన్ (సవరణ) బిల్లు 7. తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు (స్థాపన, నియంత్రణ) (సవరణ) 8. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు 9. తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లు 10. తెలంగాణ మునిసిపాలిటీల నిబంధనల చట్ట (సవరణ) బిల్లు. గత కొన్ని రోజులుగా గవర్నర్ తమిళి సై వద్ద పలు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి.

# భారత్‌లోనే... భారీ విగ్రహం

మొదటి పేజి తరువాయి

ఏర్పాటుకు 155 టన్నుల స్టీల్.. 111 టన్నుల కంచుతో రూపొందించారు. సుమారు రూ.146 కోట్ల వ్యయంతో తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ విగ్రహం వెడల్పు 45 అడుగులు ఉండగా.. కింద పార్లమెంటు ఆకృతిలో ఏర్పాటు చేసిన పీఠం 50 అడుగుల ఎత్తు వరకు ఉంటుంది. ఎడం చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని.. కుడి చేతిని ముందుకు చాచి చూపుడు వేలుతో గొప్ప ఆత్మవిశ్వాసంతో కనిపిస్తున్న బాబాసాహెబ్ విగ్రహం నెక్లెస్ రోడ్డులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

36 ఎకరాల్లో భాగంగా 2 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ విగ్రహం నిర్మిస్తున్నారు. మిగతా స్థలంలో మ్యూజియం, సమావేశ మందిరం, అంబేద్కర్ స్క్వేర్ ను ఏర్పాటు చేస్తున్నారు. కాగా.. అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా.. 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ 2016లోనే ప్రకటించారు. దీనికోసం నెక్లెస్‌రోడ్డులోని ఎన్టీఆర్ పార్కు పక్కన కేటాయించి భూమి పూజ చేశారు. ఏడాది వ్యవధిలోనే విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ.. ఆరేళ్ల సమయం పట్టింది. ఒకవైపు రాష్ట్ర పరిపాలన కేంద్రమైన నూతన సచివాలయం.. మరోవైపు అమరుల స్మారకం.. అంబేద్కర్ భారీ విగ్రహం.. హైదరాబాద్ కు మణిహారంగా నిలవనున్నాయి.

హైదరాబాద్‌లో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని భారీగా జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం నిర్వహించే విగ్రహావిష్కరణ సభకు ఒక్కో నియోజకవర్గం నుంచి 300 మంది చొప్పున మొత్తం 119 నియోజకవర్గాల నుంచి 35,700 మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేయనున్నారు. రోడ్డు రవాణా సంస్థకు చెందిన మొత్తం 750 బస్సులు ప్రజా రవాణా కోసం ఏర్పాటు చేశారు. అలాగే అక్కడికి వచ్చేవారి కోసం లక్ష స్వీట్ ప్యాకెట్లు.. లక్షన్నర మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు సిద్ధంచేస్తోంది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అంబేద్కర్ మనవడికి ఇప్పటికే ఆహ్వానాలు అందాయి. విగ్రహావిష్కరణ కార్యక్రమం చరిత్రాత్మకంగా.. దేశం గర్వించేలా జరపాలని సంబంధిత అధికారులకు, మంత్రులకు సీఎం కేసీఆర్ ఆదేశించారు.

భారత రాజ్యాంగ నిర్మాతకు నివాళు లర్పించేందుకు ఏప్రిల్ 14న ప్రత్యేక హెలికాప్టర్‌లో విగ్రహావిష్కరణ సందర్భంగా పూలవర్షం కురిపిస్తారు. విగ్రహావిష్కరణలో భాగంగా భారీ క్రేన్‌తో విగ్రహానికి ఉన్న తెరను తొలగించి గులాబీలు, తెల్లటి పుష్పగుచ్ఛాలు, తమలపాకులతో చేసిన భారీ దండతో మాల వేయనున్నారు. వారి సంప్రదాయ పద్ధతిలో జరిగే వేడుకకు బౌద్ధ సన్యాసులను మాత్రమే ఆహ్వానిస్తారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం బహిరంగ సభ జరగనుంది. దీనిని ముఖ్యమంత్రి కేసీఆర్, అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రసంగిస్తారు. దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి ప్రాణంపోసిన సజీవ శిల్పి స్థపతి రాంజీ సుతార్. 98 ఏళ్ల వయసున్న ఈ విశ్వకర్మే రాంజీ సుతార్ మహారాష్ట్రలోని ధూలె జిల్లాలోని గోందూరు గ్రామానికి చెందినవారు. రాంజీ సుతార్ సాధారణ శిల్పి కాదు...దేశంలోనే అత్యంత భారీ విగ్రహాలకు ప్రాణప్రతిష్ట చేసిన వ్యక్తి. ఎక్కడ చరిత్ర నిటారుగా తలెత్తుకుని.. ఠీవీగా నిలబడి చూస్తుందో.. అక్కడ స్థపతి రాంజీ సుతార్ చేతిలో జీవం పోసుకున్న విగ్రహం ఉంటుంది అనేంతగా.. ప్రసిద్ధి చెందారు. స్టాట్యూ ఆఫ్ యూనిటీకి నిదర్శనంగా ప్రపంచంలోనే అతిపెద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని రూపొందించింది కూడా స్థపతి రాంజీ సుతారే. అయితే.. సుతార్ నిర్మించిన ఎన్నో విగ్రహాలు, ప్రతిమలు దేశంలోనే కాకుండా విదేశాలకు తరలివెళ్లి.. అక్కడ కూడా మన చరిత్రను తలెత్తుకునేలా చేస్తున్నాయి. ప్రపంచంలోనే 26 భాగాలు, 12 షెడ్యూళ్లు 448 అధికరణలు ఉన్న అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారత పౌరులకు అందించిన మహనీయుడు బీఆర్ అంబేద్కర్. ఆయన అడుగుజాడలు నేటి తరానికి మార్గదర్శకాలు. అటువంటి మహానేతకు 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆయనకు నివాళులర్పించడం ఎంతో స్ఫూర్తిదాయకం. మనమంతా ఆయన అడుగుజాడల్లో నడవడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి.




## దళిత బంధు కు అర్హులైన వారు సద్వినియోగం చేసుకోండి పాడి

**వీణవంక,(గ్రామదండోరాన్యూస్ ):** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో రేషన్ కార్డు కలిగి ఉండి దళిత బంధు పథకం రాని దళిత కుటుంబాలు రేపు అనగా 11 వ తేదీ మంగళవారం సాయంత్రంలోగా హుజురాబాద్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీ దరఖాస్తులను సమర్పించాలని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్, హుజురాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ సరైన డాక్యుమెంట్లతో వచ్చి అప్లికేషన్ సమర్పించగలరని ఈ విషయం జిల్లా కలెక్టర్ మంత్రి గంగుల కమలాకర్ తో చర్చించి తొందరగా మంజూరు చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో కోరారు



## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**గ్రామ దండోరా, కొండపాక:** కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన జక్కుల రాకేష్ కి దుద్దెడ గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ తో కలిసి బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ 60 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఆరు నెలల క్రితం జక్కుల రాకేష్ దుద్దెడ టోల్గేట్ దగ్గర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా ఈ విషయాన్ని జక్కుల రాకేష్ కుటుంబ సభ్యులు బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ కు తెలియజేయగా ఆయన మంత్రి తన్నీరు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో 60 వేల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు.సిఎంఆర్ఎఫ్ రావడానికి కృషి చేసిన నూనె కుమార్ యాదవ్ కు జక్కుల రాకేష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు దోమల ఎల్లం, పిల్లి నాగరాజు, పల్లె బాబు, మిద్దె భాను గౌడ్, కెమ్మసారం శ్యామ్, వార్డు సభ్యులు గున్నాల చంద్రకళ, జయరాములు పంతులు తదితరులు పాల్గొన్నారు.





## అక్రమ కట్టడాలు కూల్చివేత

**కొత్తగూడెం (గ్రామ దండోరా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపాలిటీ 2వ వార్డ్ సర్వేనెంబర్ 143 లో అక్రమ కట్టడాలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. ఉదయం నుంచి పోలీసుల భారీ బందోబస్తు మధ్య అక్రమ కట్టడాలను కూల్చివేత నిర్వహించారు. తమకు ఎలాంటి సమాచారం,నోటీసులు ఇవ్వకుండా ఇండ్లు కూల్చి వేయడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే వార్డులో పుట్టగొడుగులా వెలుస్తున్న అక్రమ కట్టడాలను వదిలేసి తమ ఎన్నో ఏళ్లగా ఇక్కడ గుడిశాల్లో నివసిస్తున్న మాపై ఎందుకు ఇంత కక్ష కట్టారని ఇప్పటికే రెండుసార్లు మా ఇల్లును కూల్చివేశారని పక్కనున్న వాటిని వదిలేసి మా ఇళ్లను కూల్చివేయడం ఏమిటని అధికారులను బాధితులు ప్రశ్నించారు. ఇండ్లు ఖాళీ చేసేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరినా అధికారులు వినిపించుకోవడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. అనుమతి లేకుండా ఏలాంటి కట్టడాలు నిర్మించినా కూల్చివేస్తామని రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. రెండు జేసీబీల సాయంతో సుమారుగా 16 అక్రమ కట్టడాలను కూల్చివేత చేసినట్లు అధికారులు తెలిపారు.



## బాధితునికి చెక్కును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మూడుచింతలపల్లి(గ్రామ దండోరా):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని అద్రస్ పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గ్యార భూపాల్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్రస్ పల్లి గ్రామానికి చెందిన జీడి సతీష్ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకోగా సోమవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో వారి కుమారునికి కృష్ణకు45వేల రూపాయల చెక్కును మంత్రి మల్లారెడ్డి అందజేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్‌నగర్‌లో క'సాయి' కబ్జాలు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం, దేవేందర్ నగర్ లోని సర్వే నంబర్ 329/1 లోని ప్రభుత్వ భూముల్లో పాగా వేసిన కబ్జాదారుడు సాయిరాజు ఇప్పటికే ఒక ఎకరం ప్రభుత్వ భూమిని ఆక్రమించి అందులో 60, 80 గజాల ప్లాట్లు చేసి సుమారు మూడు కోట్ల రూపాయలు దండుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ కబ్జాదారుడు తనకు తోడుగా ఓ గంజాయి బ్యాచ్ ను వేసుకుని, వార్తలు రాసిన విలేకరులపై దాడులకు పాల్పడుతూ, ఓ పోలీసు అధికారి అండదండలతో బరితెగించి రెచ్చిపోతూ.... స్థానిక రెవెన్యూ అధికారులకు సవాల్ గా మారాడు. ఇంత జరుగుతున్నా కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు. సాయి రాజు విసిరే బిస్కెట్ లు ఎవరెవరు తిన్నారు, బరితెగించిన కబ్జాదారుడు సాయిరాజు ప్రస్తుత స్టేటస్ ఏంటి... బెంజి కారులో షికార్లు కొడుతూ విలాసవంతమైన జీవితం ఎలా గడుపుతున్నాడు... ఇప్పటికి ఎన్ని అక్రమ నిర్మాణాలు చేశాడు... అనే విషయాలతో 'గ్రామ దండోరా' తెలుగు దినపత్రిక ప్రత్యేక కథనం**



ఎమ్మార్వో కు కంట్రీ వచ్చింది



భూకబ్జాదారుడు, సాయిరాజు







పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిది

**క్రైం ((గ్రామ దండోరా):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ భూములు పట్టపగలే మాయమౌతున్నా తమకేమీ పట్టనట్టుగా వ్యవహారిస్తున్నారు స్థానిక రెవిన్యూ అధికారులు. గత సంవత్సరం ఆగష్టు లో తన కబ్జా తతంగానికి తెరలేపిన భూకబ్జాదారుడు సాయి ఇప్పటికే ముప్పైకి పైగా అక్రమ నిర్మాణాలు ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసుకున్నాడు. ఇక్కడ ప్రభుత్వ భూమిలో ప్లాట్ లు అమ్మి సొమ్ము చేసుకున్న సాయి తన విలాస జీవితంలో భాగంగా ఓ బెంజి కారును కొనుక్కుని అందులో షికార్లు చేస్తున్నాడు. ఇదంతా కూడా ఎక్కడో మారు మూల ప్రాంతంలో కాదు. కుత్బుల్లాపూర్ రెవిన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న దేవేందర్ నగర్ సర్వే నంబర్ 329/1 లోనే... పూర్తి వివరాల్లోకి వెళితే... తానొక ఆవారా... రోడ్డుపై తిరిగే రౌడీ ఫెల్లో... పోలీస్ ఇన్ఫార్మర్ నని చెప్పుకుని పబ్బం గడుపుకునే వెధవ.... వీటన్నింటికంటే కొందరు దొంగలతో దోస్తానా... ఇదే ఖచ్చితమైన నిజం అని నిరూపించే ప్రభుత్వ భూముల్లోని భూకబ్జాలు. ఇదంతా కూడా సరిగ్గా సరిపోయే క్యారెక్టర్ ఉన్న కబ్జాదారుడు సాయిరాజు భాగోతం. ఈ ఊరూ పేరూ లేని ఎదవ భూకబ్జాలకు తెరలేపి సరిగ్గా నేటికి ఎనిమిది నెలల సమయం అవుతుంది. దేవేందర్ నగర్ లోని ప్రభుత్వ భూముల్లో ఎనిమిది నెలల్లోనే సుమారు ముప్పై ఇండ్ల నిర్మాణం చేసినా తమకేమీ తెలియదన్నట్టు వ్యవహరిస్తున్న కుత్బుల్లాపూర్ రెవిన్యూ అధికారుల అవినీతి భాగోతం ఇట్టే అర్థమౌతుంది. కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని కొన్ని వందల ఎకరాల్లో విస్తరించి వున్న ప్రభుత్వ భూముల్లో ఎవడో ఒక ఎదవ, ఎదో ఒక సందర్భాన్ని ఆసరాగా చేసుకుని కబలిస్తూ అందులో తన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాడు. ఇదే తరహాలో ఊరూ పేరూ లేని, ఎవడికీ తెలియని ఓ పిల్ల కుంక గత ఎనిమిది నెలల క్రితం ఇక్కడి ప్రభుత్వ భూమిలో పాగా వేశాడు. గత సంవత్సరం దేవేందర్ నగర్ లోని రాధాకృష్ణ మందిరం వెనుకాల సర్వే నంబర్ 329/1 లోని ప్రభుత్వ భూమిలోఒక అక్రమ నిర్మాణాన్ని ఏర్పాటు చేశాడు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న కొందరు విలేకరులు ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాల ఫోటోలు తీసుకుని అక్కడ నుండి వెళుతున్న సమయంలో అక్కడే మద్యం, గంజాయి మత్తులో ఉన్న కబ్జాదారుడు సాయి అనుచరులు సుమారు పన్నెండు మంది ఒక్కసారిగా ఇద్దరు విలేకరులపై దాడికి పాల్పడి రెచ్చిపోయారు. అంతటితో ఆగకుండా వారు దాడి చేస్తున్న ఘటనను వారే వారి సెల్ ఫోన్ లలో చిత్రీకరించుకుని నానా బూతులు తిడుతూ, ఒక రకమైన హంగామా సృష్టించారు. అంతే కాకుండా ఓ విలేకరి వద్ద అతడి చరవాణి దొంగిలించి అక్కడ నుండి వెళ్లిపోయారు. ఇక్కడ జరిగిన తతంగమంతా స్థానికంగా ఉన్న ఓ వ్యక్తి వెనకుండి నడిపించినట్టు విశ్వసనీయ సమాచారం. తరువాతి రోజు జర్నలిస్టు నాయకుల చొరవతో జీడిమెట్ల పోలీసుల్ స్టేషన్ లో బాధిత జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన జీడిమెట్ల పోలీసు స్టేషన్ హౌస్ అధికారి నామమాత్రపు సెక్షన్ లతో కేసు నమోదు చేసి కబ్జాదారులకు ఊరటనిచ్చాడు. అనంతరం జర్నలిస్టు సంఘాల నాయకులు, తోటి జర్నలిస్టులతో కలిసి సూరారంలోని కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారికి భూకబ్జాదారుడైన సాయిరాజు పై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతిపత్రం అందజేశారు. ఇదంతా కూడా ఒక నాలుగు రోజుల కథ. ఆ తర్వాత కబ్జాకు పాల్పడిన సాయిరాజు ఓ పోలీసు అధికారి సహాయంతో దాడి జరిగిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకరిని మచ్చిక చేసుకుని, పరోక్షంగా భయాందోళనకు గురి చేసి కేసు కాంప్రమైస్ చేసుకున్నట్టు విశ్వాసనీయ సమాచారం. దీంతో అంతా అయిపోయిందనుకున్న సదరు క 'సాయి' అంతటితో ఆగకుండా సుమారు ఒక ఎకరా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, ఫోర్జరీ సంతకాలతో ప్లాట్ లు అమ్ముకుని సొమ్ము చేసుకున్నాడని తెలుస్తుంది. ఒక ఎకరా ప్రభుత్వ భూమిలో సుమారు ముప్పై ఇండ్లను నిర్మించి ఒక్కో ప్లాట్ ను పది లక్షల నుండి పదిహేను లక్షల రూపాయలకు అమ్మి తన విలాసవంతమైన జీవితానికి పునాదులు వేసుకున్నాడు. అంతేకాకుండా, తానొక పోలీస్ ఇన్ఫార్మర్ అని చెప్పుకుంటూ చంద్రగిరి నగర్ లో చిన్నపాటి కార్యాలయాన్ని ఓపెన్ చేసి అందులో చోటా మోటా వ్యవహారాల్లో కలుగజేసుకుని అందులోనూ కొన్ని డబ్బులు దండుకున్నాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి, జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడి, లక్షలు దండుకుంటున్న భూకబ్జాదారుడు క 'సాయి' పై పీడీ యాక్టు నమోదు చెయ్యాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వ భూములను కాపాడి భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జైహింద్ నినాద సృష్టికర్త జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్/గ్రామ దండోరా న్యూస్:** తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం, టీబీఎస్ఎస్ ఆధ్వర్యంలో జైనుల్ అబిద్ హసన్ సఫ్రానీ జయంతి వేడుకలను సోమవారం రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా టీబీఎస్ఎస్ అధ్యక్షుడు, న్యాయవాది రాజలింగు మోతె అబిద్ హసన్ సఫ్రానీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.స్వాతంత్రోద్యమ కాలంలో జై హింద్ అనే పదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చింది నేతాజీ సుభాష్ చంద్రబోస్ కాగా, దీని సృష్టికర్త మాత్రం అబిద్ హసన్ సఫ్రానీ అని తెలిపారు. నేతాజీ బోస్ కు వ్యక్తిగత కార్యదర్శిగా, అనువాదికుడిగా ఉండేవాడిని గుర్తు చేశారు. బోస్ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ లో అబిద్ అసన్ సఫ్రానీ మేనేజర్ పనిచేశాడన్నారు. ఇండియన్ నేషనల్ ఆర్మీలో భిన్న వర్గాలకు చెందినవారు ఉండేవారని, వారిలో కొంతమంది నమస్కార్ అని,మరి కొంతమంది రామ్ రామ్ అని, అస్సలాము అలైకుమ్ రకరకాలుగా అభివాదం చేసుకునేవారని, ఎన్ని రకాలుగా అభివాదాలు చేసుకోవడం నచ్చక, తన సన్నిహితుడైన అబిద్ హసన్ సఫ్రానీ ప్రతిపాదించిన జైహింద్ అనే పదాన్ని ఆమోదించి, ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చాకిలి రమేష్, డి బి ఎస్ ఎస్ అధ్యక్షుడు చీర్ల సత్యం, నాయకులు కల్లు జోయల్, వేల్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి శుద్దీకరణ ప్లాంట్ ప్రారంభించిన మంత్రులు





**గ్రామ దండోరా, కొండపాక,కుకునూరు పల్లి :** దేశం లోనే ఇంటింటికి మంచి నీళ్లు ఇచ్చిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీష్ రావు , రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి మరియు ఆర్డబ్ల్యూఎస్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు . సోమవారం మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుండి మంగోలు నీటి శుద్దీకరణ కేంద్రంకు రా వాటర్ ను సరఫరా చేయు పంపుల ట్రయల్ రన్ కార్యక్రమంను వారు ప్రారంభించారు. మిషన్ భగీరథ చరిత్రలో ఇది సుస్థిరమయిన రోజు అనీ, దేశంలోనే ప్రతిరోజు 540 ఏం ఎల్ డీ సామర్థ్యంతో నీటి విడుదల చేసే పంపు హౌస్ ను ఈ రోజు ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వైద్య ,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీష్ రావు , రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుకునూర్ పల్లి మండలం మంగోల్ గ్రామంలో నిర్మించిన వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ 50 ఎకరాల విస్తీర్ణంలో 12 వందల 12 కోట్ల రూపాయలతో రోజుకి 540 మిలియన్ లీటర్లను శుద్ధి చేయడానికి రాష్ట్రంలోనే అతిపెద్దగా నిర్మించిన నీటి శు ద్దీకరణ ప్లాంట్ ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 1900 ఆవసాలకు, 9 నియోజకవర్గాలోని 16 మున్సిపాలిటీ లకు తాగునీరు అందనున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ దేశంలోనే తెలంగాణకు మకుటాయమానంగా నిలుస్తోందని..తెలంగాణ ను చూసి నేర్చుకోవాలని ఇతర రాష్ట్రాలకు కేంద్రం చెప్పిందని ఈ విషయాన్ని కేంద్రమే పార్లమెంట్ లో ఖితాబు ఇవ్వడం తో పాటు అవార్డుల మీద అవార్డులు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ కేంద్రం మాత్రం నిధుల కేటాయింపు లో తెలంగాణకు సహకరించదని, తెలంగాణా పథకాలను కేంద్రం కాపీ కొడుతు.. తమ పథకాలు అని చెబుతోందని తెలిపారు.ఈ పంపు హౌజ్ ద్వారా హైదరాబాద్ కు మేలు జరగబోతుందని, ఇప్పటి వరకు 300 మిలియన్ లిటర్లు నగరానికి సరఫరా అవుతుండగా, ఇప్పుడు మరో 300 మిలియన్ లీటర్ల నీటి సరఫరాకు అవకాశం ఏర్పడిందని మంత్రి హరీష్ రావు అన్నారు. భవిష్యత్ లో పెరిగే హైదరాబాద్ అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు అంతే కాకుండా ఏడు జిల్లాలోని 10 నియోజకవర్గాలకు గ్రావిటీ ద్వారా నీటి సరఫరా అవుతుందనీ, భవిష్యత్ 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు చెప్పారు. జూన్ నెలలో పూర్తి కావాల్సిన ఈ పథకాన్ని రెండు నెలలు ముందుగానే పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎం కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి స్మితా సభర్వాల్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ , ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , ఎఫ్ డీ సీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు .

# చరిత్రలో నిలిచిపోయేలా

# తెలంగాణ కార్యక్రమాలు





### అభివృద్ధికి నమూనాగా నిలిచిన మన రాష్ట్రం

### కెసిఆర్ లాంటి నాయకుడి వల్లనే సాధ్యమయ్యింది.

### పలు కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**రాజన్న సిరిసిల్ల:** చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలు తీసుకురావాలనే కల్పన కేవలం కేసీఆర్ లాంటి నాయకుడితోనే సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ తొమ్మిదేండ్లలో అన్ని రకాల కార్యక్రమాలు అద్భుతంగా జరిగాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు నిరంతరం, నిర్విఘ్నంగా సాగాలంటే కేసీఆర్ లాంటి మనసున్న నాయకుడు ఉంటేనే అమలవుతాయి. పేదలకు లాభం జరుగుతుంది. ఇంకెవరు వచ్చినా ఈ కార్యక్రమాలన్నీ మాయమైపోయే పరిస్థితి ఏర్పడుతది అని మంత్రి కేటీఆర్ తెలిపారు. అందుకే మళ్లీ కెసిఆర్‌ను ఆశీర్వదించాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గండిలచ్చపేట గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, సావిత్రీభాయి పూలే విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. కేసీఆర్ ప్రగతి ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ గ్రామంలో తెలంగాణ దళిత బంధు అనే కార్యక్రమం కింద ఇద్దరు సోదరులు కలిసి రూ. 25 లక్షలతో ఏర్పాటు చేసుకున్న పౌల్ట్రీ

ఫాం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు కేటీఆర్. పోయినవారం ఎల్లారెడ్డిపేటలో దళితబంధు పథకం కింద రైస్ మిల్లును ప్రారంభించాం. పదిరె గ్రామంలో 9 మంది కలిసి 90 లక్షలతో పెట్రోల్ బంక్ పెట్టుకున్నారని కలెక్టర్ చెప్పారు. దాన్ని కూడా అంబేద్కర్ జయంతి తర్వాత ప్రారంభించుకుంటామని తెలిపారు. గండిలచ్చపేటలో దళిత బంధు కింద 30 కుటుంబాలు వ్యాపారాలు మొదలు పెట్టాయి. ఆర్థికంగా ఎదుగుతున్నందుకు గండిలచ్చపేట దళితులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలపుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. దళిత బంధు లాంటి పథకాలు అమలు కావాలంటే నాయకుడికి గుండె నిండా ధైర్యం ఉండాలన్నారు కేటీఆర్. ఊకదంపుడు ఉపన్యాసాలతో ఐదేండ్లు టైం పాస్ చేసిన సీఎంలు చాలా మంది ఉన్నారని తెలిపారు. కానీ కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధుతో వ్యాపారాలు పెట్టి, లాభాలు పొందుతున్నామని లబ్ధిదారులు చెబుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 40 వేల కుటుంబాలకు లబ్ది జరిగిందని తెలిపారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో వైకుంఠధామం ఏర్పాటు చేసుకున్నాం అని కేటీఆర్ వెల్లడించారు. డంపింగ్ యార్డు, నర్సరీ, ట్రాక్టర్ ట్రాలీ, పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసుకున్నాం. ఇలాంటి పథకాలు దేశంలోని ఇతర గ్రామాల్లో లేవు. ఈ తీరుగా పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఉత్తమ గ్రామపంచాయతీలు తెలంగాణలోనే ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. ఇలాంటి పనులు చేయడం వల్లే అవార్డులు వస్తున్నాయన్నారు. కంటి వెలుగులాంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా అమలు చేయడం లేదు. గుడ్డితనం వచ్చే దాకా బతికిన వారు చాలా మంది ఉన్నారు. వయసు పెరిగే కొద్ది కంటి, ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందుకే సీఎం కేసీఆర్ నాయకత్వంలో కంటి వెలుగు కార్యక్రమం చేపట్టాం. అవసరమైన వారికి కండ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కాంగ్రెస్, బీజేపీ నేతల కుటుంబాలకు అందడం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ ప్రభుత్వం రైతుబంధు అమలు చేయలేదు. కాంగ్రెస్, బీజేపీ నేతల ఇంటికి నీళ్లు, 24 గంటల నాణ్యమైన కరెంట్ వస్తలేదా..? రైతుబంధు, రైతుబీమా వస్తలేదా..? ఆసరా పెన్షన్లు వస్తలేవా.. ఇవన్నీ వాస్తవాలు కాదా..? ఆలోచించామని కోరుతున్నా.. విమర్శ కోసం విమర్శ చేయడం కాదు. నాయకుడికి దమ్ముంటే సంపద సృష్టించి పేదలకు పంచాలనే సంకల్పం ఉంటే ఇవన్నీ జరుగుతాయి. ఇదే గండిలచ్చపేటలో 2014కు ముందు ఒక ఎకరం భూమి విలువ ఎంత..? ఇవాళ ఎంత పెరిగింది అనేది ఆలోచించాలి అని కేటీఆర్ సూచించారు.



కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ ఫేస్ 01 బస్టాప్ న వీవంలో ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చాలివేంద్రాని ఏర్పాటు చేశారు. రాష్ట్ర మహిళ కోశాధికారి వందనపు శిల్ప, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల నాగరాజు ముఖ్య అతిధులుగా హాజరై చాలివేంద్రం ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, సభ్యులు గురుప్రసాద్, వెంకటేశ్వర్లు, సంతోష్, ఏ.రాఘవేంద్ర, ఏ.సతీష్, శ్రీనివస్ గుప్త, పవన్, ఎల్లకొండ జయకుమార్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

### రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థానం పిలుపు



భద్రాచల దేవస్థానం వారు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సేవను గుర్తించి అప్పగించిన బాధ్యతను గత 2నెలల క్రితం కోటి తలంబ్రాలు దీక్షను కార్యక్రమం అద్భుతంగా నిర్వహించి భద్రాచల దేవస్థానానికి తలంబ్రాలను అందివ్వడం వల్ల ఏఈవో గారు అభినందించారు.సీతారాముల కల్యాణం అనంతరం తలంబ్రాలను రామకోటి సంస్థకు ఇవ్వనున్నట్లు భద్రాచలం దేవస్థాన ఏఈవో శ్రవణ్ కుమార్ గారు తెలిపారని సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు గారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తలంబ్రాలను తీసుకు రావడానికి నేడు భద్రాచలం వెళ్తున్నానని ఈ తలంబ్రాలను తీసుకొచ్చి కోటి తలంబ్రాలను దీక్షలో పాల్గొన్న వేలాది భక్తులకు అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

### తెలంగాణ చౌక్ జంక్షన్ కు నూతన హంగులు రూ.6.50 కోట్లతో

## 13 జంక్షన్ లు అభివృద్ధి మంత్రి గంగుల..



**గ్రామ దండోరా కరీంనగర్ టౌన్:** ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలుడిజైన్ ఎంపికలో మంత్రి గంగుల ప్రత్యేక మార్పునుల పురోగతి పై కాంట్రాక్టర్ కు పలు సూచనలుపనుల్లో వేగం పెంచాలని ఆదేశంనిర్ణీత గడువులోగా ఐలాండ్ పనులు పూర్తి చేయాలి : మంత్రి గంగులకరీంనగర్‌లోని చౌరస్తాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నేడు సోమవారం తెలంగాణ చౌక్ లో ఐలాండ్ నిర్మాణ పనులను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని, నిర్ణీత గడువులోగా ఐలాండ్ పనులు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. అధికారులతో కాసేపు ముచ్చటించి పనులకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. కరీంనగర్ లో జంక్షన్ ల అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఈ పనులు పూర్తి అయిన తరువాత ట్రాఫిక్ సిగ్నల్స్ అందుబాటులోకి వస్తాయని అన్నారు.. ఇప్పటికే నగరంలోని కోర్టు, బస్టాండ్, కమాన్ చౌరస్తాలను సుందరంగా తీర్చిదిద్దమని మిగితా చౌరస్తాలను కూడా అత్యంత సుందరంగా తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా నగరంలోకి స్వాగతం పలికే చౌరస్తాలను మరింత సుందరంగా వెల్లడించారు... ఈ మేరకు సుందరీకరణ పనుల కోసం రూ. 6.50 కోట్లను కేటాయించి 13 చౌరస్తాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఉత్తర తెలంగాణకు గేటు వేగా కరీంనగర్

# ప్రారంభానికి సిద్ధమైన తీగల వంతెన మంత్రి గంగుల.

**గ్రామ దండోరా కరీంనగర్ టౌన్:** పూర్తయిన అప్రోచ్ రోడ్డు పనులు తుదిదశకు డైనమిక్ లైటింగ్ సిస్టం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గంగులఏప్రిల్ 14న కరీంనగర్‌లో కేబుల్ బ్రిడ్జి ప్రారంభం కరీంనగర్ ప్రజలుఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కలల వారధి కేబుల్ బ్రిడ్జి ఈ నెల 14న ప్రారంభిస్తామని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ వెల్లడించారు.నేడు సోమవారం కేబుల్ బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ ఆర్ వి కర్ణన్ సి పి సుబ్బారాయుడు తో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ మానేరు నదిపై 224 కోట్లతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, అప్రోచ్ రోడ్డు పనులు డైనమిక్ లైటింగ్ సిస్టం పనులు తుదిదశకు చేరుకున్నాయని అన్నారు..కేబుల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం తర్వాత ప్రతి ఆదివారం ఆదివారం సాయంత్రం 6



గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు సందర్శకులను అనుమతిస్తామని వెల్లడించారు.

**ప్రజల సందర్శన నిమిత్తం**

కొద్ది రోజుల పాటు క్రాకర్ షో లు, లెజర్ షో లు, ఫుడ్ ఫెస్టివల్ తో పాటు ఈ బ్రిడ్జికి ఇరువైపుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం చేసిన కేబుల్ బ్రిడ్జి నగరానికి ఒక పర్యాట కేంద్రంగా ఉంటుందన్నారు. ఈ బ్రిడ్జిపై 6.5 కోట్లతో డైనమిక్ లైటింగ్ పనులు పూర్తి అవుతున్నాయన్నారు.

**6 నెలల్లో మానేరు రివర్ ఫ్రంట్**

మానేరు రివర్ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని.. మరో ఆరు నెలల్లో మానే రివర్ పంట పనులు పూర్తి అవుతాయని.. కేబుల్ బ్రిడ్జ్ మానే రివర్ ఫండ్ పనులు పూర్తయితే కరీంనగర్ కు పర్యాటక శోభ సంతరించుకుంటుందని అన్నారు..ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆర్ వి కర్ణన్ సిపి సుబ్బారాయుడు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు కార్పొరేటర్లు బండారు వేణు వాళ్ల రమణారావు నేతి కుంట యాదయ్య కాశెట్టి శ్రీనివాస్కోల ప్రశాంత్ నేతి రవివర్మ మిడిదొడ్డి నవీన్ కర్ర సూర్య శేఖర్, బట్టు వరప్రసాద్ మొగిలోజు వెంకటే,, లకావత్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు

### పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### పై ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఘాటు వ్యాఖ్యలు



**మణుగూరు, గ్రామ దండోరా:** పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సస్పెండ్ చేశాము అని రేగా కాంతారావు తెలిపారు.పార్టీ మారి మాట్లాడలే తప్ప పార్టీలో ఉంటూ జాతీయ పార్టీ నాయకుడు కేసీఆర్ పై మాట్లాడడం తిన్నంట వాసాలు లెక్కపెట్టినట్లే.కెసిఆర్ అభివృద్ధి పథకాలు మీకు, మీ కుటుంబ సభ్యులకు చెందట్లేదా..మాయమాటలు చెప్పి మోసం చేస్తూ డబ్బాలు కొట్టుకోవడం తప్ప ఏమీ లేదు ఆయన గత ఎన్నికల్లో అనేక మందిని మోసం చేశారు.వైఎస్ఆర్సిపి లో ఉన్నప్పుడు ఎడవల్లికి టికెట్ ఇస్తానని చెప్పి వనమాకు టికెట్ ఇచ్చారు.రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి మృతి చెందిన తర్వాత వారి సతీమణి నామినేషన్ వేసిన క్రమంలో పొంగులేటి టిఆర్ఎస్ పార్టీలోకి చేరింది వాస్తవం కాదా.పార్టీ మారకుండా పార్టీలో ఉంటూ కేసిఆర్ ని విమర్శించడం సరైనది కాదు.మిగతా వారి పైన కూడా సస్పెండ్ వేటు పై త్వరలో నిర్ణయం తీసుకుంటారు అని అన్నారు.జిల్లాలో ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతుంటే.. జరగలేదనే చెప్పే వాళ్ళ మాటలు ప్రజలు నమ్మరు.రోజు రోజుకి గ్రాఫ్ పడిపోతోంది వాళ్లు అంతర్మాదంలో పడిపోయారు. ఏం చేయాలో అర్థం కావట్లేదు. ఏ పార్టీ కి పోవాలో తెలియట్లేదు ఏం అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఈ జిల్లాలో ఊహల కందని అభివృద్ధి జరిగింది అని ఆయన పేర్కొన్నారు అభివృద్ధి జరగలేదని విమర్శించడం సరైంది కాదు అని,రేపు ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం ప్రజలు ఎవరి పక్షాన నిలబడతారో తెలిసిపోతుంది అని అన్నారు.ఏ ఎన్నిక జరిగినా ప్రజలందరూ కేసీఆర్ వెంటే నిలబడ్డారు ఇలాంటి వెన్నుపోటు దారులు తప్ప, పార్టీలో అవకాశం ఇచ్చినటువంటి వాళ్ళు కూడ పోవడం సిగ్గు చేటు, కెసిఆర్ పై నిందలేసే వాళ్ళపై ఎన్నికల్లో ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పాలో ఆ విధంగా చెప్తారు.డబ్బు ఉందని చెప్పేసి ఏదో అహంగా మాట్లాడి కొనగలుగుతనకుంటే ఖమ్మం జిల్లా ప్రజానీకం చాల చైతన్యవంతమైన ప్రజానీకం పదికి పది అన్ని నియోజకవర్గాల్లో సర్వేల ఆధారంగా 100% మేమే గెలుస్తున్నాం అని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు





### క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

#### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి

#### కబడ్డీ విజేతలకు 2 లక్షల 50 వేల రూపాయల నగదు బహుమతి అందజేత

**రామచంద్రాపురం గ్రామ దండోరా న్యూస్:** పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడలతో పాటు క్రీడాకారుల అభివృద్ధికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో శంషాబాద్ నర్సింలు జ్ఞాపకార్థం స్థానిక కౌన్సిలర్ శంషాబాద్ రాజు ఏర్పాటు చేసిన కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. స్వతహాగా క్రీడాకారుడైన ఎమ్మెల్యే జిఎంఆర్.. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతిభ కలిగిన క్రీడాకారులను రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించేలా ఉచిత శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల పటాన్చెరు పట్టణంలోని మైత్రి క్రీడ మైదానాన్ని ఏడు కోట్ల రూపాయలతో ఆధునికరించి సంవత్సరం పొడవునా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. యువత పెడదారి పట్టకుండా క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకి లక్ష అయిదు వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకి 65 వేల రూపాయలు, తృతీయ జట్టుకి 30 వేల రూపాయలు నగదు బహుమతులుఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు



### ఘనంగా సీనియర్ జర్నలిస్ట్, భూమి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...



**కూకట్ పల్లి,(గ్రామ దండోరా):** భూమిశ్రీను (శ్రీనివాస్ రెడ్డి)పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అరికపూడిగాంధీ, తెలంగాణ టీటీడీ అడ్వైసరీ కమిటీ వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, పీసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,సిటీ టైగర్ రమన తదితరులు వేరువేరుగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.అనితరసాధ్యం, విప్లవ భావాలు కలిగిన కూకట్పల్లి జర్నలిస్టుల పోరాట యోధుడు, ప్రజల పక్షాన ప్రతిపక్షంలా నిలబడే జర్నలిస్ట్ నాయకుడు అంటూ పలువురు భూమిశ్రీను సేవలను కొనియాడుతూ నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలంటూ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు, ఆశీస్సులు అందజేశారు. భూమి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో జర్నలిస్టులు లక్ష్మణ్ ప్రసాద్ కొత్త, ఆర్కె దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, నాగరాజు యాదవ్ ,నరసింహయాదవ్, దామోదర్ రెడ్డి, జై కుమార్, హరిశివకృష్ణ, సాగర్, రెడ్డి,మురళి,కొండల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్,భూమన్నా, భాస్కర్, యాకన్నా, దప్పు రామస్వామి,వంశీ, సదా మహేష్ , సముద్రాల కిరణ్, శైలజ , లక్ష్మి, నాగమణి,రామారావు, కైలాష్, నరసింహ, నాగరాజు,మహేశ్ గౌడ్, బాషా, క్రాంతి, రాము, సుమన్, ప్రవీణ్, శంకర్, సోమిరెడ్డి,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పవన్, సతీష్,ఆనందరావు,రాజు, శ్రవణ్, ప్రణయ్, రాజేష్, వెంకట్ రెడ్డి, పరశురామ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ బిల్లులు ఆపడంలో కుట్ర

**సిద్దిపేట:** రాష్ట్ర శాసనసభ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా ఏడు నెలలుగా గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆపారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. కోర్టులకు వెళ్లి కేసులు వేస్తే తప్ప బిల్లులు పాస్ కానీ పరిస్థితి ఏర్పడిందని గవర్నర్‌పై మంత్రి మండిపడ్డారు. సుప్రీంకోర్టులో కేసు వేస్తే ఇవాళ రెండు మూడు బిల్లులు పాస్ చేశారు. బీజేపీ కుట్రలు చేస్తూ రాష్ట్ర ప్రగతిని ఎంతగా అడ్డుకుంటుందో గమనించాలన్నారు. ఫారెస్టు యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపారు. ఇది రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడం కాదా? అని ప్రశ్నించారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా ఉద్యోగాలు ఇస్తామంటే, ఆ బిల్లును ఏడునెలల పాటు ఆపి ఇప్పుడు రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. మా పిల్లలకు ప్రొఫెసర్లు చదువులు చెప్పొద్దా? అని నిలదీశారు. బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో అన్ని యూనివర్సిటీలకు కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును 1961 నుంచే అమలు చేస్తున్నారు. గవర్నర్ తీరు సబబేనా? ఎక్కడి నుంచి ఆదేశాలు వస్తే రాష్ట్రాన్ని ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. దీని వెనుక రాజకీయం ఏంటి అనేది అందరికి తెలుసన్నారు. గవర్నర్ చర్యలను తెలంగాణ సమాజం అసహ్యించు కుంటుందని మంత్రి ధ్వజమెత్తారు. సరైన సమయంలో కేంద్రానికి తెలంగాణ సమాజం గుణపాఠం చెబుతుందన్నారు.

## 21కి బండి సంజయ్ కేసు వాయిదా

**హైదరాబాద్:** పదో తరగతి పేపర్ లీకేజీ కేసులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దాఖలు చేసిన పిటిషన్ పై తదుపరి విచారణను ఏప్రిల్ 21కి వాయిదా వేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బండి సంజయ్ రిమాండ్ ఆర్డర్ పై విచారణ చేపట్టిన కోర్టుకు.. ఆయన బెయిల్ మీద బయటికి వచ్చారని అడ్వకేట్ జనరల్ తెలియజేశారు. బండి సంజయ్ పోలీసుల విచారణకు సహకరించడం లేదని, ఆయన తన ఫోన్ హ్యాండ్ ఓవర్ చేయకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. విచారణకు సహకరించనందుకు గానూ బండి సంజయ్ బెయిల్ రద్దు చేయండంటూ ఏజీ కోరారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ బెయిల్ రద్దుపై అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. రిమాండ్ మీద విచారణ అవసరం లేదని ప్రభుత్వ తరఫు న్యాయవాది వాదించడతో.. రిమాండ్ ఇల్లీగల్ మీద వాదనలు వినిపిస్తామని బండి సంజయ్ తరపు న్యాయవాది స్పష్టం చేశారు. అనంతరం ఫోన్ ఇవ్వకపోవడం, పోలీసులకు సహకరించడం లేదన్న విషయాలను అఫిడవిట్ లో దాఖలు చేసి రికార్డ్ లో ఉంచాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 21కి వాయిదా వేస్తూ తీర్పు ఇచ్చింది.

## లోకేశ్ పాదయాత్ర విచ్ఛిన్నానికి కుట్ర

**అమరావతి:** లోకేష్ పాదయాత్రను విచ్ఛిన్నం చేయాలని కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిజిపికి లేఖ రాశారు. అందువల్ల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పాదయాత్ర సజావుగా సాగేటట్లు రక్షణ ఏర్పాట్లు చేయాలంటూ డీజీపీకి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య లేఖ రాశారు. 66 రోజులుగా వేలాది మంది అభిమానులతో సాగుతున్న లోకేష్ పాదయాత్రను విచ్ఛిన్నం చేయాలని కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని లేఖలో ప్రస్తావించారు. అనంతపురం జిల్లాలో ఉవ్వెత్తున సాగుతున్న పాదయాత్ర చూసి కొంతమంది వైసీపీ పెద్దలకు కన్ను కుట్టిందన్నారు. తన సామ్రాజ్యంలో అడుగుపెడితే పాదయాత్రను భగ్నం చేస్తానని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బీరాలు పలుకుతున్నారని ఆయన మండిపడ్డారు. అరాచకం, దౌర్జన్యాలకు పేరుగాంచిన పెద్దిరెడ్డి పాదయాత్రను భగ్నం చేస్తానని చెప్పడం సరికాదన్నారు. డీజీపీ వెంటనే తాడిపత్రి ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకొని లోకేష్ పాదయాత్రకు ఆటంకాలు లేకుండా తగిన రక్షణ చర్యలు చేయాలని కోరారు. తాడిపత్రి డీఎస్పీ చైతన్య ఎట్టిపరిస్థితుల్లోనూ యువనేత పాదయాత్రను తాడిపత్రిలో జరగనివ్వనని ఎమ్మెల్యేకు హామీ ఇవ్వటం పోలీస్ అధికారిగా దుర్మార్గపు చర్య ? తగని పని అని అన్నారు. పాదయాత్రకు ఏ ఆటంకం జరిగినా ప్రభుత్వం, ముఖ్యంగా పోలీసు శాఖ పూర్తి బాధ్యత వహించాలని వర్ల రామయ్య లేఖలో పేర్కొన్నారు.

## ఉద్యోగల పేరుతో కెసిఆర్ మోసం

**హైదరాబాద్:** తెలంగాణలో నిరుద్యోగులను కెసిఆర్ ఉద్యోగాల పేరుతో మోసం చేశారని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం తప్పదని హెచ్చరించారు. ఇందుకునా తెలంగాణ తెచ్చుకుందని ప్రశ్నించారు. ఈ మేరకు అఖిల పక్షాలన్నీ ఏకమై ఉమ్మడిగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. దానికోసం సోమవారం షర్మిల మొదలుపెట్టిన టీ-సేవ్ అనే కార్యక్రమానికి అఖిల పక్షాలు హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో మాట్లాడిన షర్మిల.. రాష్ట్ర ప్రభుత్వ పని తీరుపై మండిపడ్డారు. నిరుద్యోగుల సమస్యలపై పట్టించుకోని సర్కారుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల తెలంగాణ నిరుద్యోగులకు, విద్యార్థులుకు తీవ్ర నష్టం జరుగుతోంది షర్మిల అన్నారు. ఫీ రియంబర్స్ మెంట్, ఉద్యోగాల భర్తీ, యూనివర్సిటీల్లో వసతుల కల్పనకు ఫోరమ్ పోరాటం చేస్తోందని వెల్లడించారు. 1లక్ష 91 వేల ఉద్యోగ ఖాళీగా ఉన్నాయని పిఆర్సీ కమిషన్ చెప్పుంటే.. కేసీఆర్ మాత్రం కేవలం 80 వేల ఖాళీలు ఉన్నాయని చెప్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ మెడలు వంచాలంటే అఖిల పక్షాలన్నీ ఒకటి కావాలని, రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఐక్య వేదిక, ఉమ్మడి కార్యాచరణ ఖరారు చేయాలని కోరారు. ఈనెల 17 న ఒక వేదికపై 24 లేదా 48 గంటలు నిరాహార దీక్ష చేసేందుకు షర్మిల సిద్ధం అయ్యారు. ప్రగతి భవన్ ను ముట్టడి చేసి రోజుంత అక్కడే కూర్చోవాలని నిర్ణనించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి దయాకర్, గద్దర్ తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లలో మంచినీరు సరఫరా చేయాల్సిందే

**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్లోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, వీధి వ్యాపారులు తప్పని సరిగా జలమండలి సరఫరా చేసే తాగు నీటిని గానీ, ఆర్ఓ వాటర్, శుద్ధి చేసిన నీటిని గానీ తప్పని సరిగా ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ, హోటళ్లు, రెస్టారెంట్లలో తప్పనిసరి పరిస్థితుల్లో వాటర్ బాటిల్స్ సరఫరా చేస్తే ఆయా బాటిల్స్ పై ముద్రించిన గరిష్ట ధరను మాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని అనేక హోటళ్లు, రెస్టారెంట్లలో వేర్వేరు బ్రాండ్ల పేరుతొ బాటిల్ వాటర్‌ను అత్యధిక ధరకు విక్రయిస్తున్నారని ఒక స్వచ్ఛంద సంస్థ చేసిన ఫిర్యాదు మేరకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్పందించారు.

# వరంగల్ సిపి రంగనాథ్‌ను

# వదిలే ప్రసక్తి లేదు

**ఆయన అవినీతి చిట్టా లెక్కలు తీస్తున్నాం**

**నా ఫోన్ మాయం చేసింది పోలీసులే**

**బలగం సినిమా బంధాలను చూపింది**

**కెసిఆర్ కుటుంబ విలువలు తెలుసుకోవాలి**

**బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు**





**హైదరాబాద్:** సీఎం కేసీఆర్ కు మానవ సంబంధాలు కాదు.. మనీ సంబంధాలే ముఖ్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. గతంలో రేవంత్ రెడ్డిని తన బిడ్డ పెళ్లిని చూడకుండా చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ విలువలు తెలుసుకోవాలని సూచించారు. బిజెపి నేతలతో కలసి ఆయన బలగం సినిమా చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగం తప్ప ఇంకేమి లేదన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై లాఠీ చార్జ్ చేసిన మూర్ఖుడు, తెలంగాణ ప్రజలని దోచుకుంటున్న మూర్ఖుడు.. ప్రజలను అరిగోస పెడుతున్న మూర్ఖుడు కేసీఆర్ అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు బెయిల్ రావద్దు అని ఎలా అంటాడని బండి సంజయ్ ప్రశ్నించారు. పోలీసులే తన ఫోన్ను దొంగిలించారని ఆరోపించారు. ప్రశాంత్ వాట్సాప్ చేస్తే తాను సాయంత్రం 5 గంటలకు చూసుకున్న అంటున్నారు. కానీ ఎగ్జామ్ 11:30 కి అయిపోయింది కదా అన్నారు. వరంగల్ సీపీ రంగనాథ్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని..ఆయన విజయవాడ, ఖమ్మం, వరంగల్‌లో ఏమేమి దందాలు చేసాడో తెలుసన్నారు. అన్ని బయటకి తీసుకోస్తామన్నారు. ఈ క్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్‌పై పరువు నష్టం దావా వేయనున్నట్లు బండి సంజయ్ తెలిపారు. టెన్త్ క్లాస్ ఎగ్జామ్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో రంగానాథ్ నిరాధార ఆరోపణలపై కోర్టుకు వెళ్ళనున్నట్లు తెలుస్తోంది. తన హక్కుల భంగంతోపాటు ఇతర విషయాలపై పార్లమెంట్ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయనున్నారు. మరోవైపు.. రంగనాథ్‌పై వచ్చిన ఆరోపణలను వెలికి తీస్తానని ప్రకటించారు బండి సంజయ్. దానికి తగ్గట్లే.. బండి సంజయ్ కారులో ఆసక్తికరమైన డాక్యుమెంట్స్ కనిపించాయి. రంగనాథ్‌పై వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలపై రిపోర్ట్ చేసుకున్నారు. రంగనాథ్‌పై ఉన్న ఆరోపణలను బండి సంజయ్ త్వరలో మీడియా ద్వారా బయట పెట్టే అవకాశం ఉంది. రెండు రోజుల క్రితం బీజేపీ ఎంపీలు బండి సంజయ్ అరెస్ట్ పై లోక్ సభ స్పీకర్‌కు కంప్లైంట్ చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ రాజ్య సభ సభ్యుడు డాక్టర్.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎంపీలు సోయం బాపూరావు, జీవీఎల్ నర్సింహారావు పార్లమెంట్‌లోని స్పీకర్ చాంబర్‌లో స్పీకర్ ఓం బిర్లాను కలిసి ఫిర్యాదు నోటును అందజేశారు. పార్లమెంటు సమావేశాల టైం లో ఎంపీ సంజయ్ హక్కులను కరీంనగర్ పోలీసులు కాలరాశారని రెండు పేజీల కంప్లైంట్‌ను అందించారు. లోక్ సభ సభ్యుడి హక్కులను కాలరాసినందున పోలీసులను సభాహక్కుల ఉల్లంఘన కింద విచారించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే, బండి సంజయ్ సెల్‌ఫోన్ మిస్సింగ్ మిస్టరీగా మారింది. బండి సంజయ్ ఫోన్ మిస్సింగ్‌పై ఫిర్యాదు కాపీని డీసీపీ ఆఫీసులో ఇస్తున్నామన్నారు బీజేపీ లీగల్ టీమ్ సభ్యులు. ఫోన్‌ను బండి సంజయ్ మిస్ చేసే అవకాశమే లేదని స్పష్టం చేశారు. ఫోన్ మిస్సవడంతోనే ఫిర్యాదు చేసేందుకు వెళు న్నామన్నారు బీజేపీ లీగల్ టీమ్ సభ్యులు. మానవ సంబంధాలు తెలియని కేసీఆర్ కు బలగం సినిమా అంకితమన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్. ఏప్రిల్ 10వ తేదీ సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని దేవి థియేటర్ లో బలగం సినిమా చూశారాయన. బండి సంజయ్ తోపాటు ఇతర బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో థియేటర్ లో సినిమా చూశారు. 'బలగం సినిమా అద్భుతంగా ఉంది. మా కరీంనగర్ కి చెందిన వేణు డైరెక్షన్ లో వచ్చిన ఈ సినిమాలో మానవ సంబంధాలు, కుటుంబ బాధ్యతల గురించి చక్కగా చూపించారు. మన హిందు సనాతన ధర్మాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించారు. మనిషి బతికున్నప్పుడు, చనిపోయాక ప్రాముఖ్యతను బాగా చూపంచారు. ప్రస్తుత సమాజంలో ఒకరు చనిపోతే దాన్ని 11 రోజులు పండుగలా చేసుకుంటున్నారు.. కానీ దాని ప్రాముఖ్యత ఎవరి తెలీదు. పిట్టకి పెడుతున్నారు కానీ కాకి ముట్టిందా లేదా అని పట్టించుకోట్లేదన్నారు. 'పేరు, పబ్లిసిటీ, కలెక్షన్స్ కోసం చూడకుండా ఒక మంచి సినిమాని తీసిన వేణుకి నా అభినందనలు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వేణు ఇప్పుడు నలుగురికి ఉపాధి కల్పిస్తున్నాడు. కేసీఆర్ కి మానవ సంబంధాలు కాదు.. మనీ సంబంధాలే ముఖ్యం. కేసీఆర్ కుటుంబ విలువలు తెలుసుకోవాలి. మానవ సంబంధాలు తెలియని కేసీఆర్ కు ఈ మూవీ అంకితం. ఈ సినిమా కేసీఆర్ చూడాలి. చూసి బంధాలు, వాటి విలువలు తెలుసుకోవాలని బండి సంజయ్ పేర్కొన్నారు.

# వైఎస్ వివేకా హత్య కేసు దస్తగిరి వాంఙ్మూలం ఆధారంగా విచారణ తగదు

### మరోమారు హైకోర్టులో ఎంపి అవినాశ్ పిటిషన్ దాఖలు

**హైదరాబాద్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద హత్య కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి మరోసారి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాను వేసిన పిటిషన్‌లో మధ్యంతర దరఖాస్తు చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. మార్చి 14న సీబీఐజరిపిన విచారణకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డ్‌ను ఇవ్వాలని కోర్టును వైపీపీ ఎంపీ కోరారు. వివేకా హత్య కేసులో ఇటీవల అవినాష్ రెడ్డిని సీబీఐ ప్రశ్నించింది. ఇప్పటి వరకు నాలుగుసార్లు సీబీఐ విచారణకు అవినాష్ రెడ్డి హాజరయ్యారు. అయితే హత్య కేసులో విచారణకు హాజరుకాకుండా మినహాయింపు కోసం గతంలో అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే అవినాశ్‌రెడ్డికి మినహాయింపు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తన పిటిషన్‌పై తీర్పు వచ్చేవరకు విచారించకుండా అడ్డుకోవాలన్న ఆయన అభ్యర్థననూ తోసిపుచ్చింది. అయితే తీర్పు వెలువరించేదాకా ఆయన్ను అరెస్టు చేయొద్దని సీబీఐని ఆదేశించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ కేసుకు సంబంధించి వైఎస్ భాస్కర్‌రెడ్డి పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగనుంది. ఏ4 నిందితుడు దస్తగిరినీ అప్రూవర్‌గా ప్రకటించడాన్ని సవాల్ చేస్తు పిటిషన్ దాఖలైంది. ఇదే అంశంపై ఎం వి కృష్ణారెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటీషన్‌లను కలిపిన్యాయస్థానం విచారణ జరుపనుంది. కాగా.. దస్తగిరి స్టేట్మెంట్ ఆధారంగానే అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలను సీబీఐ విచారించింది. దస్తగిరి స్టేట్మెంట్ ఆధారంగా మమ్మల్ని నేరంలోకి నెట్టడం సమంజసం కాదని భాస్కర్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. సీబీఐ చెప్పినట్లుగా దస్తగిరి స్టేట్మెంట్ ఇస్తున్నారని భాస్కర్ రెడ్డి ఆరోపించారు. కీలక పాత్ర పోషించిన దస్తగిరికి బెయిల్ ఇవ్వటం సరికాదన్నారు. వివేక హత్య కేసులో కీలకంగా ఉన్న ఆయుధాన్ని కొనుగోలు చేసింది దస్తగిరినే అని తెలిపారు. దస్తగిరి బెయిల్ సమయంలోను సీబీఐ సహకరించిందని చెప్పారు. దస్తగిరిపై ఉన్న ఆధారాలను కింది కోర్టు పట్టించుకోలేదని అన్నారు. దస్తగిరికి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని భాస్కర్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు.

## విశాఖ కోడికత్తి కేసులో మినహాయింపు ఇవ్వండి

**విజయవాడ:** కోడికత్తి కేసులో ఎన్ఐఎ కోర్టుకు హాజరు కాలేనని సిఎం జగన్ మరోమారు తెలిపారు. సిఎంగా తను వస్తే భద్రాతా వాహనాలతో ట్రాఫిక్ సమస్య వస్తుందని తెలిపారు. ఈ మేరకు సిఎం జగన్ తరఫున కోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తీవ్ర సంచలనం సృష్టించిన విశాఖ ఎయిర్‌పోర్టు కోడి కత్తి కేసులో ఎన్ఐఏ కోర్టులో సీఎం జగన్మోహన్‌రెడ్డి తరపున రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. సీఎం జగన్‌కు వ్యక్తి గత హాజరు మినహాయింపు ఇచ్చి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాలని లాయర్ వెంకటేశ్వర్లు పిటిషన్ దాఖలు చేశారు. అలాగే ఈ కోడి కత్తి ఘటనలో కుట్ర కోణం దాగి ఉందని.. దీనిపై ఎన్ఐఏ సమగ్ర విచారణ జరపాలంటూ మరో పిటిషన్ దాఖలు చేశారు. కోడి కత్తి శ్రీనుపై స్వగ్రామంలో 2017లో కేసు ఉందని న్యాయస్థానానికి లాయర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. స్వయంగా విచారణకు హాజరుకావాలంటూ సీఎం జగన్‌కు గత వాయిదాలో మెజిస్ట్రేట్సూచించారు. ఈ నేపథ్యంలో తాజాగా జగన్ తరుపున లాయర్ రెండు పిటిషన్లు వేశారు. అడ్వకేట్ కమిషనర్ ద్వారా సాక్ష్యం నమోదుకు అవకాశం ఇవ్వాలని పిటిషన్‌లో ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉందని.. పేదలకు అందించే సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో జగన్ పొందిపరిచారు. అలాగే కోర్టుకు సీఎం హోదాలో హాజరైతే భద్రత కోసం వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతాయని పేర్కొన్నారు. అందుకే అడ్వకేట్ కమిషనర్‌ను నియమించి ఆయన సాక్ష్యంలో నమోదు చేయాలని పిటిషన్‌లో జగన్ కోర్టును అభ్యర్థించారు.

# ఫూలే బాటలోనే తెలంగాణ కార్యక్రమాలు

## ఫూలే ఆశయాలను కొనసాగించేలా అభివృద్ధి

## ఫూలే జయంతి సందర్భంగా సిఎం కెసిఆర్ సంస్మరణ

**హైదరాబాద్:** ఈ దేశంలో మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమేనని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా ఈ దేశానికి పూలే చేసిన సేవలు, త్యాగాలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా, దళిత, గిరిజన, బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జ్యోతిబా పూలే దాదాపు రెండు వందల ఏండ్ల క్రితమే కార్యాచరణ చేపట్టారని సీఎం పేర్కొన్నారు. వారు అనుసరించిన సామాజిక సమానత్వ పంథా, నాటి భారతీయ సమాజంలో కొనసాగుతున్న సాంప్రదాయ సామాజిక విలువలను, వ్యవస్థలను సమూలంగా మార్చివేసేందుకు బాటలు వేసిందని కేసీఆర్ తెలిపారు. గుణాత్మక మార్పు దిశగా.. దేశంలోని స్త్రీలు, దళిత బహుజనులు ఉద్యమించేలా పూలే కార్యాచరణ పురికొల్పిందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. మహాత్మా పూలేను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయంగా తన గురువుగా ప్రకటించుకున్నారని సీఎం గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆశయాలను నెరవేర్చేదిశగా తెలంగాణ ప్రభుత్వం తన ప్రాధాన్యతాక్రమాన్ని రూపొందించుకుని అభివృద్ధి సంక్షేమ కార్యాచరణను అమలు చేస్తున్నదని కేసీఆర్ స్పష్టం చేశారు. జ్యోతిబా పూలే అందించిన స్ఫూర్తితో 'వికాసమే వివక్షకు విరుగుడు' అనే విధానాన్ని అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నేడు తెలంగాణలోని దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాలు, మహిళలు.. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా, విద్యాపరంగా మెరుగైన ఫలితాలు సాధించి సామాజిక సమానత్వ దిశగా పురోగమించాయని సీఎం పేర్కొన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో ఎక్కువ శాతం బహుజన వర్గాలు లబ్ధిదారులుగా వున్నారని సీఎం తెలిపారు. అందరితో పాటుగా దళితబంధు, షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రత్యేక ప్రగతినిధి, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్, ఎస్సీలకు నైపుణ్య శిక్షణ, ఎస్సీలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక ప్రగతి నిధి, పారిశ్రామికవేత్తలకు అండగా టీఎస్ ప్రైడ్, ఎస్టీలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, గిరిజనులకు ఆత్మగౌరవ భవనాలు, గ్రామ పంచాయతీలుగా గిరిజన తండాలు వంటి అనేక కార్యక్రమాలను, ఎస్సీ ఎస్టీల ప్రగతి కోసం ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. ఇదే సందర్భంలో.. బీసీల వికాసానికి మహాత్మాజ్యోతిబా పూలే విదేశీ విద్యానిధి, బీసీ గురుకులాలు, గొర్రెల పంపిణీ, బెస్త, ముదిరాజుల ఉపాధి కోసం చెరువుల్లో చేపల పెంపకం, బీసీలకు ఆత్మగౌరవ భవనాలు, గీత, చేనేత, మత్స్యకార్మికులకు ప్రమాద బీమా, కల్లు దుకాణాల పునరుద్ధరణ, గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు, నేతన్నకు చేయూత, సెలూన్లకు ఉచిత్ విద్యుత్ ద్వారా నాయీ బ్రాహ్మణులకు చేయూత, రజకులకు ఆధునిక లాండ్రీ యంత్రాలు, దోభీ ఘాట్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను సంబ్బంధ వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. పూలే ఆశయ సాధన దిశగా మహిళలకు గురుకుల విద్యతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. అణగారిన వర్గాలు, బహుజనుల సమగ్ర వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వారి సామాజిక, ఆర్థిక ఆత్మగౌరవాలను ద్విగుణీకృతం చేస్తున్నాయని సీఎం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి వెనుక మహాత్మా పూలే ఆదర్శాలు, ఆశయ సాధన లక్ష్యాలు ఇమిడి ఉన్నాయని సీఎం అన్నారు. తెలంగాణలో సాధిస్తున్న విజయాలు దేశానికి ఆదర్శంగా నిలిచిన నేపథ్యంలో భారత సమాజంలో అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు సమానత్వం ఆవిష్కరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తన కార్యాచరణను కొనసాగిస్తూనే ఉంటుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

# కొత్త బింగ్‌కు ఇండియాలో ఆదరణ





న్యూఢిల్లీ: చాట్‌జీపీటీతో వచ్చిన బింగ్ కొత్త వెర్షన్‌ను వాడుతున్న దేశాల్లో ఇండియా టాప్ 3 లో ఉందని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. గూగుల్‌తో పోలిస్తే తమ సెర్చింజిన్ చాలా బెటర్ అని పేర్కొంది. చాట్‌జీపీటీతో కూడిన బింగ్ ప్రివ్యూని ఈ ఏడాది ఫిబ్రవరి 7 న మైక్రోసాఫ్ట్ లాంచ్ చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే చాట్‌జీపీటీని 2022, నవంబర్‌లో ఓపెన్‌ఏఐ లాంచ్ చేసింది. 'సెర్చింగ్ మారింది. మరింత మారుతుంది. టీవీ వచ్చినప్పుడు రేడియో పోలేదు. కానీ, టీవీ మరింత ఎక్సైట్‌మెంట్‌గా మారింది. అలానే సెర్చ్‌లు పోవు కాని మరింత ఎక్సైటింగ్‌గా మారుతాయి. ఎందుకంటే ఇవి సెర్చ్ కూడా ఇవ్వని ఆన్సర్లను ఇస్తున్నాయి. బింగ్‌తో మేము లీడర్‌షిప్ పొజిషన్‌లో ఉన్నాం' అని మైక్రోసాఫ్ట్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ యూసఫ్ మెహ్ది అన్నారు. ప్రపంచం సెర్చింజన్ల నుంచి 'వెబ్‌కు కో–పైలెట్' గా ఉండే వాటివైపు మారుతోందని, ఈ విషయాన్ని కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ముందుగానే గుర్తించారని పేర్కొన్నారు. ఏఐ చాట్‌బాట్‌లు సెర్చ్ చేయడాన్ని మరింత మెరుగ్గా మారుస్తాయని, ప్రశ్నలకు సమాధానాలిస్తాయని, చాట్ చేస్తాయని, కంటెంట్‌ను క్రియేట్ చేస్తాయని అన్నారు. 'ప్రస్తుతం బింగ్‌లో 10 కోట్లకు పైగా డైలీ యాక్టివిటీస్ జరుగుతున్నాయి. మేము 169 దేశాల్లో ఉన్నాం. టాప్ 3 మార్కెట్‌లలో ఇండియా ఉంది. ఇమేజ్ క్రియేటింగ్ ఫీచర్‌ను ఇక్కడ ఎక్కువగా వాడుతున్నారు' అని మెహ్ది పేర్కొన్నారు.

# గ్లోబల్ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో

## 21 శాతానికి చేరుకున్న ఇండియా వాటా

న్యూఢిల్లీ: దేశంలో ఇంటర్నెట్ వాడకం గత పదేళ్లలో పదిరెట్లకు పైగా పెరిగింది. గ్లోబల్‌గా మొబైల్ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో సగం వాటా ఇండియా, చైనా నుంచే ఉంది. జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్ ఇదే విషయాన్ని ట్విట్టర్‌లో పంచుకున్నారు. 'గ్లోబల్‌గా మొబైల్ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో ఇండియా వాటా 2012 లో 2 శాతం ఉండేది. 2022 లో ఈ నెంబర్ 21 శాతానికి పెరిగింది' అని పేర్కొన్నారు. ఇండియా ఎదుగుతోందనడానికి ఇదే అతిపెద్ద సాక్ష్యమని అన్నారు. ఆయన పంచుకున్న ఓ గ్రాఫ్ ప్రకారం, 2012 లో గ్లోబల్‌గా మొబైల్ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో చైనా వాటా10 శాతంగా, నార్త్ అమెరికా, యూరోపియన్ యూనియన్, జపాన్, సౌత్ కొరియా వాటా 73 శాతంగా, ఇండియా వాటా 2 శాతంగా ఉండేది. 15 శాతం వాటా మిగిలిన దేశాలది ఉండేది. 2022 నాటికి చైనా వాటా 27 శాతానికి, ఇండియా వాటా 21 శాతానికి పెరిగింది.




నార్త్ అమెరికా, ఈయూ, జపాన్, సౌత్ కొరియా వాటా 25 శాతానికి పడిపోయింది. మిగిలిన దేశాల వాటా 27 శాతానికి పెరిగింది. జియో కారణంగా ఇండియాలో ఇంటర్నెట్ వాడకం విపరీతంగా పెరిగింది. ఈ టెలికం కంపెనీ 2016 లో స్టార్ట్ అయ్యింది. అప్పటి నుంచి ఇంటర్నెట్ వాడకంలో ఇండియా వెనక్కి తిరిగి చూడలేదు. దేశంలో యాక్టివ్‌గా ఇంటర్నెట్ వాడుతున్న వారు 2022 లో 70 కోట్లకు చేరుకున్నారని 'ఇండియా ఇంటర్నెట్ రిపోర్ట్–2023' లో నెల్సన్ పేర్కొంది. అంతేకాకుండా 12 ఏళ్ల కంటే ఎక్కువ వయసు
ఉన్నవారు యాక్టివ్‌గా ఇంటర్నెట్ వాడడం ఏడాది ప్రాతిపదికన 20 శాతం పెరిగిందని వెల్లడించింది. 2021 డిసెంబర్ నాటికి దేశంలో యాక్టివ్‌గా ఇంటర్నెట్ వాడుతున్నవారు 59.5 కోట్లుగా ఉన్నారు. ఈ రిపోర్ట్ ప్రకారం, 70 కోట్ల మందిలో 45 కోట్ల మంది వీడియో కంటెంట్ కోసం ఇంటర్నెట్ వాడుతున్నారు. వీరిలో ఆన్‌లైన్ వీడియోలు చూస్తున్నవారితో పాటు వీడియో కాల్స్ మాట్లాడేవారు కూడా ఉన్నారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, డిజిటల్ పేమెంట్స్ కోసం ఇంటర్నెట్ వాడడం 2022 లో ఏడాది ప్రాతిపదికన 43 శాతం పెరిగిందని నెల్సన్ సర్వే పేర్కొంది.

# విక్రయ ప్రక్రియలోనే వైజాగ్ స్టీల్



న్యూఢిల్లీ : వైజాగ్ స్టీల్ అమ్మకం ప్రక్రియ కొనసాగు తుందని ఉక్కు మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ (వైజాగ్ స్టీల్) కొనుగోలుకు ఆసక్తి చూపు తున్న బిడ్డర్లతో కేంద్ర ప్రభుత్వం చర్చలు కొనసాగిస్తుందని ఉక్కు మంత్రిత్వ శాఖ భేటీలో పాల్గొన్న వ్యక్తులు పేర్కొన్నట్లు బిజినెస్ లైన్ ఓ కథనం ప్రచురించింది. ఆ సమాచారం మేరకు.. పెట్టుబడుల ఉపసంహరణలో భాగంగానే గతేడాది సెప్టెంబర్‌లో ఫోర్జ్ వీల్ యూనిట్ కార్యకాలపాలు, నిర్వహణను నిలిపివేశారు. సంస్థ ప్రయివేటీకరణకు వీలుగా లావాదేవీల సలహాదారున్ని కూడా నియమించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) విక్రయ ప్రక్రయను పర్యవేక్షిస్తుంది. ఆర్‌ఐఎన్‌ఎల్ ఫోర్జ్ వీల్ ఏడాదికి 80,000 యూనిట్ల సామర్థ్యాన్ని కలిగి ఉంది. "డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ ట్రాక్‌లోనే ఉంది. మెరుగైన ఆర్థిక సాధ్యత కోసం సంస్థను ప్రయివేటు శక్తులకు బదిలీ చేసే ప్రణాళికలు కొనసాగుతున్నాయి. సుమారు 24 ఎకరాల భూమి మానిటైజేషన్ కూడా చేయబడుతుంది." అని ఓ అధికారి పేర్కొన్నారు. ఆర్‌ఐఎన్‌ఎల్‌ను అమ్మి తీరుతామని ఇంతక్రితం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, దీపమ్ సెక్రటరీ తూహిన్ కాంత్ పాండే పలు సార్లు స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌లో 100 శాతం వాటాల విక్రయానికి 2021 జనవరిలోనే కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్లే పనిలోనే తాము ఉన్నామని పాండే తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాంట్‌ను ప్రయివేటుకు అమ్మనివ్వబోమంటూ వైజాగ్ స్టీల్ ఉద్యోగులు, కార్మికులు, అక్కడి ప్రజా సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయమూ తెలిసిందే.

## పవర్ ఫైనాన్స్ అదిరిపోయే రిటర్న్

**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగంలోని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి) తమ ఇన్వెస్టర్లకు అదిరిపోయే రాబడిని అందిం చింది. తన డివిడెండ్, షేర్ల పెరుగుదలతో బ్యాంక్ ఎఫ్‌డిల కంటే ఆకర్షణీయ రిటర్న్ ఇచ్చింది. గడిచిన ఏడాదిలో ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.10 డివిడెండ్‌ను అందించింది. అదే సమయంలో షేర్ ధర 30 శాతం పెరిగింది. ఏడాదికి క్రితం పిఎఫ్‌సి షేర్ విలువ రూ.120గా ఉంది. గురువారం ఈ కంపెనీ షేర్ విలువ రూ.156 వద్ద నమోదయ్యింది. 2022 జూన్‌లో ప్రతీ షేర్‌పై రూ.1.25, సెప్టెంబర్‌లో రూ.2,25, నవంబర్‌లో మరో రూ.3, 2023 ఫిబ్రవరిలో రూ.3.50 శాతం చొప్పున పలు సార్లు డివిడెండ్ చెల్లింపులు చేసింది. షేర్ల ధర పెరుగుదల, డివిడెండ్ కలుపుకుంటే నిరకరంగా 38 శాతం రాబడి నమోదయ్యింది. గతేడాదిలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై గరిష్టంగా వడ్డీపై 7 శాతం రాబడి ఉంది.






## లేఆఫ్స్‌పై గూగుల్ నిర్ణయం..

### కొనసాగుతున్న ఉద్యోగుల నిరసనలు!

ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ తొలగింపులపై ఉద్యోగులు రోడ్డెక్కారు. లండన్ గూగుల్ కార్యాలయంలో ఉద్యోగులు ఏప్రిల్ 4న నుంచి ఆందోళన ప్రారంభించారు. ఆ ఆందోళనలు కొనసాగుతున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 12వేల మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. గూగుల్ నిర్ణయంతో 15ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఉద్యోగులు తమ ఉద్యోగాల్ని కోల్పోవాల్సి వచ్చింది. ఈ తరుణంలో లండన్‌లో ట్రేడ్ యూనియన్ యునైట్‌లో సభ్యులుగా ఉన్న గూగుల్ ఉద్యోగులు లేఆఫ్స్ పై ఆందోళన చేపట్టారు. తమ సమస్యలను పట్టించుకోకుండా సంస్థ నిర్ణయం తీసుకుందని గూగుల్ కార్యాలయం పాంక్రాస్ స్క్వేర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా గూగుల్ సంస్థ తమ బాధల్ని పట్టించుకోవడం లేదని తెలుపుతూ 'యూనిట్ ద యూనియన్' సంస్థ ఓ నోట్‌ను విడుదల చేసింది. అందులో జనవరిలో గూగుల్ తన గ్లోబల్ ఆపరేషన్‌లో దాదాపు 10,000 మందిని తొలగిస్తున్నట్లు తెలిపింది. యూకేలో వందలాది మంది గూగుల్ సిబ్బంది ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్నాయి. వారికి న్యాయం చేయాలని యూనియన్ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. గూగుల్ ఉద్యోగుల్లో ఒకరితో సంప్రదింపులు జరుపుతోందని, అయితే సమావేశాల సమయంలో యూనియన్ ప్రతినిధులను అనుమతించడం లేదని పేర్కొంది. వ్యక్తులు ప్రతిపాదించిన రిడెండెన్సీ ప్రక్రియ గురించి ఫిర్యాదులను వినడానికి కంపెనీ నిరాకరించినట్లు నివేదిం చింది. లేఆఫ్‌లకు సంబంధించి ఉద్యోగులు, మేనేజ్‌మెంట్ చాలా సార్లు చర్చలు జరిగాయి. కానీ అవి విఫలమయయ్యాయని పేరు చెప్పేందుకు ఇష్టపడని ఓ ఉద్యోగి రాయిటర్స్‌కు తెలిపారు. మరోవైపు ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో ఉద్యోగుల తొలగింపులు అనివార?్యమని గూగుల్ పేర్కొంది.

# ఐటీలో నియామకాలకు 6 నెలలు బ్రేక్



న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో ఐటీ కంపెనీలు నియామకాల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఆరు నెలల పాటు హైరింగ్‌కు కాస్త విరామం ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఆర్థిక ఫలితాలను చూస్తే ప్రతి త్రైమాసికంలోనూ నికర నియామకాలు క్రమంగా తగ్గుతూ వచ్చాయని, రాబోయే రోజుల్లోనూ కొన్నాళ్ల పాటు ఇదే ధోరణి కొనసాగవచ్చని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. అంతక్రితం ఏడాది జోరుగా రిక్రూట్ చేసుకున్నప్పటికీ ప్రస్తుతం డిమాండ్ మాత్రమే కీలకాంశంగా మారిందని పేర్కొన్నాయి. మూడో త్రైమాసికంలోనే నియామకాలు తక్కువ స్థాయిలో ఉండగా.. నాలుగో త్రైమాసికంలోనూ దాదాపు అదే రకమైన ట్రెండ్ నెలకొందని టీమ్‌లీజ్ డిజిటల్ వర్గాలు వివరించాయి. చాలామటుకు కంపెనీలు వేచి చూసే ధోరణిలో ఉన్నాయని పేర్కొన్నాయి. ఎక్స్‌ఫెనో జాబ్ రిపోర్ట్ ప్రకారం మార్చి త్రైమాసికంలో ఉద్యోగావకాశాలు గతేడాది ఇదే వ్యవధితో పోలిస్తే 56 శాతం క్షీణించాయి. మరికొద్ది రోజుల్లో కంపెనీలు నాలుగో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించడం మొదలుపెట్టనున్న నేపథ్యంలో ఈ అంచనాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగంలో నెలకొన్న సంక్షోభ పరిస్థితులు కూడా ఐటీ రంగంలో నియామకాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఎక్కువగా బీఎఫ్‌ఎస్‌ఐ (బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా) సంస్థలకు సేవలు అందించే దేశీ ఐటీ కంపెనీల్లో హైరింగ్ మందగించింది. ఈ పరిస్థితి నెమ్మదిగా మారనున్నప్పటికీ, కొత్త ఆర్థిక సంవత్సరం తొలి నాళ్లలో మాత్రం ఆ ప్రభావాలు అలాగే కొనసాగవచ్చని ఎక్స్‌ఫెనో సహవ్యవస్థాపకుడు అనిల్ ఎథనూర్ పేర్కొన్నారు.గత రెండు త్రైమాసికాలుగా హైరింగ్‌పై కాస్త సానుకూలంగా ఉన్నా, ఇంటర్వ్యూ చేసిన అభ్యర్థులను తీసుకునే విషయంలో మాత్రం కంపెనీలు ముందుకు వెళ్లడం లేదని టీమ్‌లీజ్ డిజిటల్ సీఈవో సునీల్ చెమ్మన్‌కొటిల్ తెలిపారు.

## మణిపాల్ హాస్పిటల్స్‌లో షియర్స్‌కు మెజారిటీ వాటా

న్యూఢిల్లీ: మణిపాల్ హాస్పిటల్స్‌లో మెజారిటీ వాటాలు దక్కించుకునే దిశగా షియర్స్ హెల్త్‌కేర్ ఇండియా ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. హెల్త్‌కేర్ రంగంలో ఇదే అతిపెద్ద ప్రైవేట్ ఈక్విటీ డీల్ కాగలదని పరిశ్రమవర్గాలు తెలిపాయి. డీల్‌పై వచ్చే వారం అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని వివరించాయి. ఒప్పందం ప్రకారం మణిపాల్ హాస్పిటల్స్ విలువ సుమారు రూ.40,000 కోట్లు – రూ.42,000 కోట్లుగా మదింపు చేసినట్లు పేర్కొన్నాయి. ప్రమోటర్ కుటుంబం, ఇతర ఇన్వెస్టర్లయిన టీపీజీ, ఎన్‌ఐఐఎఫ్ నుంచి వాటాలు కొనుగోలు చేయడం ద్వారా తన వాటాను పెంచుకునేందుకు షియర్స్ ప్రయత్నాల్లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. మిగతా ఇన్వెస్టర్ల నుంచి 41 శాతం వాటాను కొనుగోలు చేయడం ద్వారా షియర్స్ తన మొత్తం వాటాను 59 శాతానికి పెంచుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వివరించాయి. మణిపాల్ గ్రూప్‌నకు 28 ఆస్పత్రులు, 8,000 పడకలు ఉన్నాయి. సింగపూర్‌కు చెందిన ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం టెమాసెక్‌కు సంబంధించిన హెల్త్‌కేర్ డెలివరీ అసెట్లను షియర్స్ నిర్వహిస్తోంది. షియర్స్‌కు మణిపాల్ హాస్పిటల్స్‌లో ప్రస్తుతం 18 శాతం వాటాలు ఉన్నాయి. దానితో పాటు అమెరికన్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ టీపీజీకి 21%, భారత సార్వభౌమ వెల్త్‌ఫండ్ నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (ఎన్‌ఐఐఎఫ్)కు 8 శాతం వాటాలు ఉన్నాయి. కోల్‌కతాకు చెందిన హాస్పిటల్ చెయిన్ మెడికా సినర్జీ, మెడాంటా హాస్పిటల్స్ ఆపరేటర్ గ్లోబల్ హెల్త్‌లోనూ షియర్స్ వాటాదారుగా ఉంది.






# ఇక 24 గంటల వ్యాపారం.

తెలంగాణలో వ్యాపారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. అన్ని దుకాణాలు, వ్యాపార సముదాయాలు 24 గంటలు తెరిచేలా ప్రభుత్వం అంగీకరించింది. దీంతో వ్యాపార వర్గాల నుంచి హర్షం వ్యక్తం అవుతోంది. కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని పేరుతో విడుదలైన జీవో ప్రకారం తెలంగాణలో షాపింగ్ మాల్స్, దుకాణాలు 24 గంటలూ తెరిచేలా అనుమతి ఇచ్చారు. దీని కోసం ఏటా ప్రభుత్వానికి పదివేల రూపాయలు చెల్లించాలి. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1988కు సవరణలు చేసిన ప్రభుత్వం ఈ మేరకు 24 గంటలు షాపులు తెరిచేలా అనుమతి ఇచ్చారు. ఇలా 24 గంటల పాటు తెరిచి ఉంచేందుకు షాపులు, షాపింగ్ మాల్స్ నిర్వాహకులు కొన్ని రూల్స్ పాటించాల్సి ఉంటుంది. సిబ్బందికి ఐడీ కార్డులు ఇవ్వాల్సి ఉంటుంది. వారికి వీక్లీహాలిడేస్ మస్ట్‌గా ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. కచ్చితమైన పని గంటల్లో వారితో పని చేయంచుకోవాలి. ఓవర్ టైం చేస్తే మాత్రం ప్రత్యేక వేతనం ఇవ్వాలి. పండగలు, సెలవు దినాల్లో పని చేసేవారికి కాంపెన్సేటరీ లీవులు కూడా ఇవ్వాలి.మహిళా ఉద్యోగులకు ప్రత్యేక వేతనం ఇవ్వాలి. రాత్రి షిఫ్టులో పని చేసేందుకు అంగీకరిస్తేనే మహిళలకు డ్యూటీలు వేయాలి. వారికి తగిన భద్రత కల్పించాలి. వారికి రవాణా సౌకర్యం కూడా కల్పించాలి. రికార్డులను సరిగా నిర్వహించాలి. పోలీస్ యాక్ట్ రూల్స్ మస్ట్‌గా ఫాలో అవ్వాలి. ఇవన్నీ ఉంటే తప్ప అలాంటి షాపులను 24 గంటలూ తెరిచేలా అనుమతులు ఇవ్వబోరు.

# ఢిల్లీపై రాజస్థాన్ భారీ విక్టరీ
## వార్నర్ సేనకు హ్యాట్రిక్ ఓటమి




న్యూఢిల్లీ: ఐపీఎల్ 16వ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ రెండో విజయం సాధించింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను 57 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. ఓపెనర్లు జోస్ బట్లర్(79), యశస్వీ జైస్వాల్(60), అర్ధ శతకాలు బాదడంతో సంజూ సేన భారీ స్కోర్ చేసింది. ఢిల్లీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ (65) ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. ట్రెంట్ బౌల్ట్ స్వింగ్ బౌలింగ్‌తో ఢిల్లీని వణికించాడు. టాపార్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. ఢిల్లీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ (65) ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు.లక్ష్య ఛేదనలో ఢిల్లీ 9 వికెట్ల నష్టానికి 142 రన్స్ మాత్రమే చేసింది. భారీ టార్గెట్‌తో బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు తొలి ఓవర్‌లోనే పెద్ద షాక్. ట్రెంట్ బౌల్ట్ దెబ్బకు ఖాతా తెరవక ముందే రెండు ప్రధాన వికెట్లు కోల్పోయింది. రెండో బంతికే పృథ్వీ షా(0) ఔటయ్యాడు. మూడో బంతికి మనీశ్ పాండే ఎల్బీగా వెనుదిరిగాడు. రిలీ రస్సో(14) స్వీప్ షాట్ ఆడబోయి అశ్విన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. దాంతో 36 రన్స్‌కే ఢిల్లీ మూడు కీలక వికెట్లు కోల్పోయింది. లలిత్ యాదవ్(38), డేవిడ్ వార్నర్(65) ధాటిగా ఆడి స్కోర్ వంద దాటించారు. వీళ్లు నాలుగో వికెట్‌కు 64 రన్స్ జోడించారు. ఆ తర్వాత పావెల్(2), అక్షర్ పటేల్(2) తొందరగా వెనుదిరిగారు. రాజస్థాన్ ఢిల్లీని 142 పరుగులకే కట్టడి చేసింది. రాజస్థాన్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్, చాహల్ మూడేసి వికెట్లు తీశారు.

అశ్విన్ రెండు, సందీప్ శర్మ ఒక వికెట్ పడగొట్టారు. మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్లు జోస్ బట్లర్(79), యశస్వీ జైస్వాల్(60), అర్ధ శతకాలు బాదారు. ఆఖర్లో హెట్‌మెయిర్(39) సిక్స్‌లతో విరుచుకు పడ్డాడు. బట్లర్, యశస్వీ తొలి వికెట్‌కు 98 రన్స్ జోడించారు. ప్రమాదకరమైన ఈ జోడీని ముఖేశ్ కుమార్ విడదీశాడు. జైస్వాల్ ఔటయ్యాక పరుగుల వేగం తగ్గింది. సంజూ శాంసన్(0), రియన్ పరాగ్(7) నిరాశ పరిచారు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి బట్లర్ ఫిఫ్టీకి చేరువయ్యాడు.

ఈ విధ్వంసక ఓపెనర్ 33 బంతుల్లో 7 ఫోర్లు, ఒక సిక్స్‌తో 50 రన్స్ స్కోర్ చేశాడు. హెట్‌మెయిర్‌తో కలిసి స్కోర్ వేగం పెంచాడు. హెయిట్‌మెయిర్ ఆఖర్లో చెలరేగి ఆడడంతో రాజస్థాన్ భారీ స్కోర్ చేయగలిగింది. ఢిల్లీ బౌలర్లలో ముఖేశ్ కుమార్ రెండు వికెట్లు తీశాడు. కుల్దీప్ యాదవ్, రోవ్‌మన్ పావెల్‌కు ఒక్కో వికెట్ దక్కింది.ఢిల్లీ బౌలర్లను రాజస్థాన్ రాయల్స్ ఊచకోత కోసింది. ఆకాశమే హద్దుగా చెలరేగుతూ 20 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 199 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్, జోస్ బట్లర్ అర్ధ సెంచరీలతో చెలరేగడంతో ..రాజస్థాన్ భారీ స్కోరు సాధించింది.



# శిఖర్ ధవన్ పట్ల ఇంత నిర్లక్ష్యమా
## ఆయనను అవమానించడం తగునా?
## టీమ్ మేనేజ్‌మెంట్‌పై హర్భజన్ మండిపాటు



**న్యూఢిల్లీ,:** శిఖర్ ధవన్ .. టీమిండియా తరఫున బ్యాటింగ్‌కు దిగి ఎన్నో మ్యాచ్‌లు గెలిపించాడు. అంతేకాదు కొన్ని సిరీస్‌ల్లో టీమిండియాకు నాయకత్వం కూడా వహించాడు. అయినా శిఖర్ ధవన్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ దారుణంగా అవమానిస్తోందని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఆరోపించాడు. ధవన్ చివరిసారిగా 2022 డిసెంబర్‌లో టీమిండియా తరఫున ఆడాడు. ఆ తర్వాత టీమ్ మేనేజ్‌మెంట్ అతడిని జట్టు నుంచి తప్పించింది. ఇక మళ్లీ టీమిండియా తరఫున ఆడే అవకాశం రాదని శిఖర్ కూడా భావిస్తున్నాడు. ఈ నేపథ్యంలో హర్భజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. శిఖర్ అద్భుత ఆటగాడు. టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. కొన్నిసార్లు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. ఓపెనర్‌గా ప్రత్యామ్నాయం కనిపించగానే ధవన్‌ను పక్కన పెట్టేశారు. టీమ్ మేనేజ్‌మెంట్ అతడికి ఇచ్చే విలువ ఇదేనా? రోహిత్, కోహ్లీ, కేఎల్ రాహుల్ వంటి ఆటగాళ్లకు ఎన్నో అవకాశాలు ఇచ్చారు. కానీ, ధవన్‌లాంటి వాళ్లకు అలాంటి అవకాశాలు ఇవ్వరు. పెద్ద పెద్ద టోర్నీల్లో ధవన్ ఎప్పుడూ విఫలం కాలేదు. ప్రస్తుతం ఐపీఎల్‌లో కూడా అద్భుతంగా ఆడుతున్నాడు. ఇంతకంటే అతడింకేం చేయాలని హర్భజన్ ప్రశ్నించాడు.ప్రస్తుత ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్‌కు ధవన్ నాయకత్వం వహిస్తున్నాడు.

# లిటిల్..లిటిల్ మాస్టర్
## సచిన్ తనయుడి అరంగేట్రమ్‌పై విషెస్




**ముంబై,:** దిగ్గజ ఆటగాడు, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ ఐపీఎల్ అరంగేట్రం కోసం ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్నాడు. దాదాపు రెండేళ్లుగా అర్జున్ ముంబై ఇండియన్స్ టీమ్‌తో పాటే ఉంటున్నాడు. అయితే ఇప్పటికీ అతడికి తుది జట్టులో స్థానం మాత్రం దొరకలేదు. శనివారం రాత్రి స్వంత మైదానంలో జరగబోయే మ్యాచ్‌లో ముంబై జట్టు చెన్నై సూపర్ కింగ్స్‌తో (ఓఎలబఅ÷ూఐ) తలపడబోతోంది. ఈ మ్యాచ్‌లో అర్జున్ బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

సచిన్ కూతురు సారా టెండూల్కర్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అర్జున్‌కు విషెస్ చెబుతూ తాజాగా చేసిన ఓ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. సారా పోస్ట్ చేసిన ఫొటోలో అర్జున్ ఆమె భుజంపై తల పెట్టుకుని నిద్రపోతున్నాడు. 'లిటిల్ బ్రదర్' అంటూ ఆ ఫొటోకు సారా క్యాప్షన్ ఇచ్చింది. దీంతో ఈ రోజు జరగబోయే మ్యాచ్‌లో అర్జున్‌కు అవకాశం వస్తుందని చాలా మంది నెటిజన్లు అనుకుంటున్నారు. కాగా, గాయం కారణంగానే తొలి మ్యాచ్‌లో అర్జున్ ఆడలేదని ముంబై టీమ్ కోచ్ మార్క్ బౌచర్ తెలిపాడు. మరి, అర్జున్ గాయం నుంచి కోలుకున్నాడో లేదో మాత్రం ఇంకా స్పష్టత లేదు. సీజన్‌లో ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడిన ముంబై టీమ్ ఆ మ్యాచ్‌లో ఓడిపోయింది. ఈ రోజు స్వంత మైదానంలో చెన్నైతో జరుగుతున్న మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలని కృత నిశ్చయంతో ఉంది. మరోవైపు ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడిన చెన్నై టీమ్ ఒక విజయం సాధించింది.

# ఒక్క వికెట్ పడితేనే ఎగిరి గంతులు
## కవియా మారన్ అల్ప సంతోషం

**న్యూఢిల్లీ,:** పాపం.. వేదికలు మారినా, ఆటగాళ్లు మారినా, సీజన్లు మారినా సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటతీరు మాత్రం మారడం లేదు. గత సీజన్ల పేలవ ప్రదర్శనను హైదరాబాద్ టీమ్ ఈ సీజన్‌లోనూ కొనసాగిస్తోంది. కెప్టెన్ మార్‌క్రమ్ వచ్చినా జట్టు ప్రదర్శనలో తేడా రాలేదు. మార్‌క్రమ్ ఎదుర్కొన్న తొలి బంతికే క్లీన్ బౌల్డ్ అయి వెనుదిరిగాడు. అయితే ఈ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ ఆటగాళ్ల కంటే ఆ జట్టు సహ యజమాని కవియా మారన్ బాగా హైలెట్ అయింది. హైదరాబాద్ టీమ్ ఎక్కడ మ్యాచ్ ఆడితే అక్కడకు వెళ్లి టీమ్‌ను ఎంకరేజ్ చేయడంలో కవియా ఎప్పుడూ ముందుంటుంది. అయితే హైదరాబాద్ బాగా ఆడినపుడు గ్యాలరీలో ఆమె





చేసుకునే సెలబ్రేషన్స్ మాత్రం ప్రేక్షకులకు కొంచెం అతిగా అనిపిస్తాయి. తాజాగా శుక్రవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో హైదరాబాద్ టీమ్ తలపడింది తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ టీమ్ నానా కష్టాలు పడి 20 ఓవర్లలో కేవలం 121 పరుగులు మాత్రమే చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ టీమ్ ఓపెనర్ కైల్ మేయర్స్ త్వరగా అవుటయ్యాడు. ఇంపాక్ట్ ప్లేయర్ ఫరూకీ వేసిన బంతిని ఆడిన మేయర్స్ మయాంక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మేయర్స్ వికెట్ పడినపుడు కవియా సంతోషం పట్టలేకపోయింది. కుర్చీ నుంచి పైకి లేచి గట్టిగా అరుస్తూ సెలబ్రేషన్స్ చేసుకుంది. అయితే ఆమె ఆనందం ఎంతో సేపు నిలవలేదు. లక్ష్యం చిన్నది కావడంతో లఖ్‌నవూ టీమ్ ఆచితూచి ఆడి విజయం సాధించింది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి కుటుంబానికి చెందిన మురుసోలి మారన్ మనవరాలు, కళానిధి మారన్ కూతురే ఈ కవియా మారన్. 30 ఏళ్ల కవియాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం.



# ఇద్దరు హీరోలతో స్టెప్పులేయయనున్న నయన్

### త్వరలోనే పట్టాలకెక్కనున్న కొత్త చిత్రం

అందం, అభినయంతో రెండు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్న అందాల భామ నయనతార భాషతో సంబంధం లేకుండా అన్నిభాషల్లో సినిమాలు చేసింది. నయన్ కొత్త సినిమాను అతి త్వరలోనే ప్రకటించనుంది. ఈ చిత్రంలో ఇద్దరు హీరోలతో కలసి నయన్ రొమాన్స్ చేయనుందని రూమర్స్ హల్‌చల్ చేస్తున్నాయి. నయనతార, మాధవన్, సిద్దార్థ్ తో కలసి సినిమా చేయనుందని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని డెబ్యుటెంట్ తెరకెక్కించనున్నారు. వై నాట్ స్టూడియోస్‌కు చెందిన శశికాంత్ దర్శకత్వం వహించనున్నారు. చాన్నాళ్లుగా నిర్మాతగా వ్యవహరిస్తున్న శశి కెప్టెన్ కుర్చీలో కూర్చొనున్నారు. ఈ మూవీకి 'ది టెస్ట్' అని టైటిల్ పెట్టారని వదంతులు ఉన్నాయి. ఏప్రిల్ చివరి నాటికి సినిమా పట్టాలెక్కనుందని కోలీవుడ్ మీడియాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సిద్దార్థ్, మాధవన్ కలసి గతంలో రెండు సినిమాలు చేశారు. 'రంగ్ దే బసంతి','యువ' చిత్రాల్లో కీలక పాత్రలు పోషించారు. శశికాంత్ గతంలో అనేక సినిమాలను నిర్మించారు. విక్రమ్ వేద, మండేలా, సూపర్ డీలక్స్ వంటి చిత్రాలను ప్రొడ్యూస్ రాశారు. నయనతార, సిద్దార్థ్, మాధవన్ ప్రస్తుతం అనేక సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. లేడీ సూపర్ స్టార్ అతి త్వరలోనే 75వ మూవీ షూటింగ్‌ను ప్రారంభించనుంది. జీడీ. నాయుడు అనే చిత్రాన్ని మాధవన్ ఈ మధ్యనే ప్రకటించారు. ఈ సినిమాలో టైటిల్ రోల్ పోషించనున్నారు.
సిద్దార్థ్ 'కీడా కోలా' అనే పాన్ ఇండియా ప్రాజెక్టులో కీలక పాత్ర పోషిస్తున్నారు.




# భారీ అంచనలాలతో విజయ్ లియో

'ఖైదీ', 'విక్రమ్' వంటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు లోకేశ్ కనకరాజ్ దేశమంతటా ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. ఆయన తాజాగా తెరకెక్కిస్తున్న మూవీ లియో . కోలీవుడ్ స్టార్ విజయ్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ 50శాతానికి పైగా పూర్తయింది. కశ్మీర్, కొడైకెనాల్ వంటి ప్రాంతాల్లో 'లియో' ను చిత్రీకరించారు. ఈ మూవీలో ఓ స్టార్ హీరో నటించనున్నారని తెలుస్తోంది. విజయ్‌కు విలన్‌గా కనిపించనున్నారని సమాచారం అందుతుంది.
'లియో' లో కోలీవుడ్ సూపర్ స్టార్ ధనుష్ నటించనున్నారని వదంతులు షికార్లు కొడుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో ఆయనకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. చెన్నైలోని శాలిగ్రామంలో ఉన్న ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈ సీన్స్‌ను షూట్ చేయనున్నారని రూమర్స్ హల్‌చల్ చేస్తున్నాయి. విక్రమ్ సినిమాలోని రోలెక్స్ పాత్ర మాదిరిగానే ధనుష్ రోల్ 'లియో' లో ఉండనుందట. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన మేకర్స్ నుంచి త్వరలోనే రానుందట. ధనుష్ ఈ మధ్య కొన్ని సినిమాల్లో నెగెటివ్ రోల్స్ చేశారు. 'ది గ్రే మ్యాన్', 'నానే వరువెన్' వంటి చిత్రాల్లో గ్రే షేడ్స్ ఉన్న పాత్రలు పోషించారు. 'లియో' ను సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ భారీ బ్జడెట్‌తో రూపొందిస్తుంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ పాత్రను పోషిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. అర్జున్, సంజయ్ దత్, మన్సూర్ అలీ ఖాన్, మిస్కిన్, గౌతమ్ మీనన్, మాథ్యూ థామస్, కతిర్, ప్రియా ఆనంద్, బాబు ఆంథోనీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'లియో' పై భారీ బజ్ ఉంది. అందుకు తగ్గట్టుగానే సినిమా కోలీవుడ్ హిస్టరీలోనే అత్యధికంగా రూ.400కోట్లకు పైగా ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది.

# తెలుగులోకి విజయ్ సేతుపతి విడుదలై విడుదల పార్ట్-1 గా ట్రైలర్ విడుదల



వెట్రిమారన్ సినిమాలకు తమిళంలోనే కాకుండా తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. తెలుగులో డబ్ చేసిన పందెం కోడి, నారప్ప వంటి సినిమాలకు ఇతనే ఒరిజినల్ దర్శకుడు. తమిళంలో విజయ్ సేతుపతి 'విడుదలై' అనే సినిమా విమర్శల ప్రశంసలందుకుంది. ఈ సినిమాతో వెట్రిమారన్ మరో హిట్టందుకున్నాడు. ఈ సినిమాను 'విడుదల పార్ట్ 1'గా తెలుగులోకి డబ్ చేయనున్నారు. తమిళంలో స్టార్ కమెడియన్ గా పేరున్న సూరి ఈ సినిమాలో సీరియస్ పాత్రలో నటించాడు. ఇందుకు సంబంధించిన ట్రైలర్ ను తాజాగా విడుదల చేశారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ సమర్పిస్తుండటంతో దీనిపై మరింత ఆసక్తి నెలకొంది. తలైవా రజనీకాంత్ ను సైతం ఈ సినిమా ఆకట్టుకుంది. ట్రైలర్ చూస్తే ఇదొక పీరియాడికల్ సినిమాగా తెలుస్తోంది.
ఎప్పటిలాగే విజయ్ సేతుపతి రా అండ్ రస్టిక్ లుక్ తో అదరగొట్టాడు. అణగారిని వర్గాల కోసం పోరాడే పెరుమాళ్ అనే నాయకుడిగా హీరో కనిపించనున్నాడు. ఆపరేషన్ ఘోస్ట్ హంట్ పేరుతో విజయ్ కోసం పోలీసులు గాలిస్తుంటారు.
కులం అనే మరో సామాజిక అంశాన్ని దర్శకుడు సబ్జెక్టుగా ఎంచుకున్నాడు. సహజమైన యాక్షన్ సన్నివేశాలు, అక్కడక్కడా ఒళ్లు గగుర్పొడిచే సీన్లు, ఇళయరాజా బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో ట్రైలర్ ను ఇంట్రెస్టింగ్ గా మలిచారు. గౌతమ్ మీనన్ కీలక పాత్రలో నటించాడు. ఏప్రిల్ 15న సినిమాను విడుదల చేయనున్నారు.





# దసరాలో కీర్తి సురేశ్ బరాత్ వీడియో విడుదల

పెళ్లి బరాత్ అంటే తెలంగాణలో మామూలుగా ఉండదు. మాస్ స్టెప్పులు..ఊరమాస్ ఎక్స్ ప్రెషన్స్?తో దుమ్ముురేపుతారు. చిన్నా పెద్దా తేడా లేకుండా డీజే పాటలు వినిపించాయంటే చాలు..కాలు ఆటోమేటిక్గా ఆడాల్సిందే. అలాంటి బరాత్ డ్యాన్సుతో స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ అదరగొట్టింది. ఊరమాస్ స్టెప్పులతో కేక పుట్టించింది. తెలంగాణా సంప్రదాయలు, సంస్కృతికి దసరా చిత్రంలో పెద్ద పీట వేశారు. అయితే ఈ సినిమాలో ముఖ్యంగా బరాత్ డాన్స్ ని పెట్టారు దర్శకుడు శ్రీకాంత్ ఓదెల. సినిమలో వెన్నెల పాత్రలో నటించిన నటించిన కీర్తిసురేశ్..ఓ సీన్ లో భాగంగా పెళ్లి కూతురు గెటప్‌లో బరాత్‌లో చేసే డ్యాన్స్ చేసింది. కిక్ ఎక్కించే స్టెప్పులతో హైలెట్‌గా నిలిచింది. కీర్తిసురేశ్ డ్యాన్స్ చేస్తుంటే థియేటర్లలో ఫ్యాన్స్ విజిల్స్ వేస్తున్నారు. మూవీలో చమ్కీల అంగీ వేసి సాంగ్ ఇన్నాళ్లు ట్రెండింగ్‌లో ఉంటే...ప్రస్తుతం కీర్తిసురేష్ మాస్ డాన్స్ దాన్ని బీట్ చేసింది. చిత్రంలో తన పెళ్లి సమయంలో కీర్తి రెచ్చిపోయి డ్యాన్స్ చేసింది. కీర్తి సురేష్ తీన్మార్ స్టెప్పుల వీడియోను మేకర్స్ విడుదల చేయడంతో ప్రస్తుతం వైరల్ అవుతోంది.కీర్తి సురేశ్ డ్యాన్స్ కు ఫిదా అవ్వని వారుండరు. మాస్ స్టెప్పులతో...బ్యాండ్ బీట్‌కు తగ్గట్లు డ్యాన్స్ చేస్తూ ఫ్యాన్స్ మనసులు కొల్లగొట్టింది మహానటి.దసరా మూవీ శ్రీరామనవమి రోజును విడుదలైంది. మొదటి షో నుంచే సూపర్ హిట్టు టాక్ తో దూసుకు పోతుంది.సింగరేణి ఏరియాలోని వీర్లపల్లి గ్రామం చుట్టూ తిరిగే కథ నేపథ్యంలో తెరకెక్కినంది.

Printed Published and Owner by KURAKULA NARSIMHA RAO Pablished at MIG 62/2,3 Rd Phase,Beside Ramya Ground,KPHB Colony,Kukatpally Medchal Malkajigiri Hyderabad Telangana State 5000072. www.gramadandora.com ph: 9493531417.